కర్నూలు । నంద్యాల
వార్త
6 డిసెంబర్ , 2023 బుధవారం పేజీలు 4

# బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి



**- కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు**

**నంద్యాల డిసెంబరు 05, ప్రభాతవార్త:** గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ సర్వేలో భాగంగా చిన్న చిన్న కారణాలతో బడికి వెళ్లని బడి ఈడు పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలలకు పంపేందుకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ డీఈఓ కార్యాలయాన్ని, సర్వశిక్ష అభియాన్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా 5నుండి 18సంవత్సరాలలోపు ప్రతి పిల్లవాడు పాఠశాలలో ఉండాలని అందుకు విరుద్ధంగా జరిగితే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ తిరుగు ప్రయాణంలో ఎస్పీజీ మైదానం సమీపంలో బడికి పోకుండా ఉన్న పిల్లల వివరాలను అడిగి తెలుసుకుంటూ ఎందుకు బడికి వెళ్లలేదని ప్రశ్నించారు. వీరిని పాఠశాలకు పంపేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్‌రెడ్డి, ప్రత్యామ్నాయ పాఠశాలల కోఆర్డినేటర్ రఘురామిరెడ్డి, సెక్టోరియల్ అధికారిణి పరాయతం లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

---

## మిచౌంగ్ తుఫాన్‌తో..
# రైతులకు తీవ్ర నష్టం..!

**- పలు గ్రామాల్లో పడిపోయిన వరిపంట**
**- ఆందోళనలో రైతులు**

**కొలిమిగుండ్ల,డిసెంబర్5,ప్రభాతవార్త:** అకాలంగా వచ్చిన మిచౌంగ్ తుఫాన్ కారణంగా మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.ప్రధానంగా కోతదశలో ఉన్న పంటలకు మిచౌంగ్ తుఫాన్ తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది.మండలంలోని కోరుమానుపల్లె, అబ్దుల్లాపురం, తిమ్మనాయునిపేట,కల్వటాల,నందిపాడు తదితర గ్రామాల్లో రైతులుసాగుచేసిన వరిపంట సుమారు వంద ఎకరాల్లో నేలకూలినట్లు రైతన్నలు వాపోతున్నారు.మరో రెండు రోజులు మిచౌంగ్ తుఫాన్ ఉందన్న కారణంగా మరింత పెద్దఎత్తున పంటలు నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.మండలంలోని చాలా గ్రామాల్లో సాగుచేసిన పంటలు నూర్పిడి చేసుకుని ఆరబోసుకున్నారు.అదే విధంగా కోతదశలో ఉన్న పంటలు ఈ తుఫాన్ కారణంగా తీవ్రంగా దెబ్బతింటున్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షం రైతన్నలకు తీవ్ర నష్టాన్ని మిగులుస్తుందని వాపోతున్నారు.



---

# బ్లాక్ మార్కెట్‌కు వెళుతున్న.. రేషన్ బియ్యం..!

- హాస్టళ్లకు వెళ్లాల్సిన రైస్ రేషన్ షాప్‌లో అన్‌లోడ్
- స్టోర్ డీలర్‌తో కుమ్మక్కైన గోడౌన్ ఇంచార్జ్ ?
- ప్రతినెలా ఇదే తంతు అనే విమర్శలు
- ఇదంతా స్టోర్ డీలర్ల కుట్ర అంటున్న అధికారులు



**ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం దారి మళ్లింది. హాస్టళ్లకు వెళ్లాల్సిన బియ్యం దారి మళ్ళీ బ్లాక్ మార్కెట్ వైపు వెళుతుండగా గుట్టురట్టయింది. బియ్యం గోడౌన్ నుంచి హాస్టళ్లకు బయలుదేరిన లోడు రైస్ బ్యాగ్‌లను ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని రేషన్ షాపులో అన్‌లోడ్ చేశారు. అక్కడ ఎందుకు దాచారు అనే ప్రశ్నకు విచిత్రమైన సమాధానం ఇస్తున్నారు. హాస్టల్‌కు తరలిస్తుండగా వర్షం వచ్చే అవకాశం ఉందనే అనుమానంతో ఆ స్టోర్‌లో దించామని చెబుతున్నారు. అంతటితో ఆగక తాము తప్పు చేయలేదని కొందరు తమను ఇబ్బంది పెట్టేందుకే ఇలా చేస్తున్నారంటూ ముసలి కన్నీరు కార్చుతున్నారు. ప్రత్యక్ష ఆధారాలతో పట్టుబడటంతో చేసిన తప్పును కాదనలేక ఈ వ్యవహారాన్ని బయట పెట్టిన వ్యక్తులదే తప్పంటూ వాపోవడం ఎంత వరకు సమంజసమో అర్థం కావడం లేదు.**

**కర్నూలు,ప్రభాతవార్త :**

కర్నూలు నగరంలోని కలెక్టరేట్ కార్యాలయం వెనుక భాగంలో రేషన్ బియ్యానికి సంబంధించిన గోడౌన్ ఉంది. గోడౌన్ నుంచి చౌక దుకాణాలకు, హాస్టళ్లకు, అంగన్ వాడి స్కూల్లకు రేషన్ వెళుతుంది. అదే క్రమంలో మంగళవారం ఉదయం సదరు గోడౌన్ నుంచి 256 రైస్ ప్యాకెట్లతో లారీ బయలుదేరింది. బస్టాండ్ వెనుక భాగంలో ఉన్న 113వ నెంబర్ రేషన్ షాపు ముందు ఆగింది. ఆ రైస్ ప్యాకెట్స్ అక్కడ అన్లోడ్ చేశారు. అంటే ఆ స్టోర్‌కు సంబంధించిన మంత్లీ రేషన్ కాదు. మంత్లీ రేషన్ ఇప్పటికే వచ్చింది.. అయిపోయిందట.. తాజాగా వచ్చిన రైస్ ప్యాకెట్లు టేక్ హోమ్ రైస్ ప్యాకెట్లు. అంటే అవి అంగన్వాడి స్కూళ్లకు లేదా హాస్టల్స్‌కు తరలించే బియ్యం. మరి ఆ బియ్యం కర్నూలు నగరంలోని 113వ నెంబర్ రేషన్ షాపులో ఎందుకు దింపారు అనేది ఇక్కడ ప్రధాన విషయం. రైస్ బయటకు తీసుకువచ్చి ఎక్కడైనా స్టోర్ చేసి... రాత్రి సమయాల్లో బ్లాక్ మార్కెట్కు తరలిస్తారనేది ఒక వాదన. అదే విధంగా గోడౌన్ నుంచి రైస్ ప్యాకెట్లు బస్టాండ్ సమీపంలో ఉన్న స్టోర్లో దింపారు. అక్కడనుండి కర్ణాటక లేదా తెలంగాణ రాష్ట్రాల్లోని బ్లాక్ మార్కెట్ కు తరలిపోతాయని విమర్శలు ఉన్నాయి. ఏది ఏమైనా హాస్టళ్లకు వెళ్లాల్సిన బియ్యం రేషన్ షాపులో ఉండడం బ్లాక్ మార్కెట్ మాయలో ఒకటని స్పష్టంగా తెలుస్తుంది. ఇలాంటి మాయలు ప్రతినెల జరుగుతాయని చర్చ జరుగుతుంది. హాస్టళ్లకు తరలించే బియ్యం తక్కువ మోతాదులో హాస్టళ్లకు తరలిస్తారని మిగిలిన బియ్యానికి వార్డెన్లు డబ్బు తీసుకుంటారని విమర్శలు ఉన్నాయి. అలా వార్డెన్లకు తక్కువ ధర చెల్లించి ఎక్కువ ధరకు ఆ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తారని వాదన ఉంది. అదేవిధంగా రేషన్ షాపులకు ఇచ్చే బియ్యం తూకం వేయడంలోనూ గోడౌన్‌లో చేతివాటం ప్రదర్శిస్తారని...

• వివరాలు 2లో

---

### 18సంవత్సరాలు నిండిన యువతీ యువకులు..
# ఓటరుగా నమోదు చేసుకోండి

**– జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్**

**నంద్యాల, డిసెంబరు 05, ప్రభాతవార్త:** వచ్చే సాధారణ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు 18సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో ఉన్న అధికారులందరూ ఓటు హక్కు నమోదు కోసం చర్యలు చేపట్టాలని సూచించారు. 2024 జనవరి 1వ తేది నాటికి 18సంవత్సరాలు నిండినా, నిండుతున్నట్లయితే ఓటరుగా నమోదు చేసుకోవాలని ఫారం-6 ద్వారా ఆన్‌లైనులో లేదా ఆఫ్‌లైనులో ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. పోలింగు పరిధిలో నివాసం ఉన్న వారు సంబంధిత పోలింగు ప్రాంతంలోని బూత్ స్థాయి అధికారి లేదా ఎలక్ట్రోలర్ అధికారి ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మరింత సమాచారం సహాయం కోసం టోల్ ఫ్రీ నంబరు 1950కి డయల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ఈకార్యక్రమం జయప్రదం చేయాలని ఆదేశించారు.



---



# భూస్వామికి బాధలు..!

**: దిబ్బగా మారిన దేవాలయ ఆవరణం**

- నాలుగు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న ధర్మకర్త పదవి
- ఇకనైనా బిందెసేవ ఉత్సవమూర్తుల ఊరేగింపు జరిగేనా...

**ఆ స్వామి లక్షాధికారి, 117 ఎకరాల భూస్వామి శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామికి బాధలు, ఆ దేవదేవునికే కష్టాలు, యేటేటా మాన్యం రూపంలో లక్షల్లో ఆదాయం, అడుగడుగునా.. స్వామికి ఆయకట్ల సేవలు, కానీ దేవాలయం ఆవరణం పరిశుభ్రంగా ఉండదు. దేవాలయం ఆవరణం దిబ్బను తలపిస్తుంది. ఆంజనేయస్వామి వీధి బురదమయం అయ్యిందని బిందెసేవ, గ్రామోత్సవ ఊరేగింపులు బంద్. నాలుగు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న ధర్మకర్త పదవి. ఇన్‌చార్జి అధికారుల నియంత్రణలో దేవాలయం. మండలకేంద్రమైన మిడుతూరులో వెలిసిన చారిత్రాత్మక దేవాలయమైన శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయానికి నిర్మాణాలు జరుగగా ఇందులో మిడుతూరు దేవాలయం 8వ తిరుమలగా గుర్తింపు పొందింది. చరిత్రలోకి వెళితే...**

**మిడుతూరు, డిసెంబర్05, ప్రభాతవార్త;** వ్యాసును కుమారుడు సుఖమహర్షి ఇచ్చిన శాప విముక్తి కోసం ఏడు రోజుల భాగవతం చెబుతాడు. అనంతరం నాగులాధిపతి అయిన తక్షుడు బ్రహ్మవేషంలో వెళ్లి పరీక్షత్తు మహారాజుకు కాటు వేసి చంపుతాడు. సర్పయాగపక్షాలన కోసం జనమే జయ మహారాజు ద్వాపరాంతం, కలియుగ ఆరంభం లో 108 శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేలాయ నిర్మాణాలకు శ్రీకారం చుడతారు. విజయనగర మహారాజుల కాలంలో జీర్ణోద్ధరణ జరిగి నిత్య పూజా కార్యక్రమాలు మొదలయ్యాయి. దీంతో కాలక్రమేనా మిడుతూరు శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయం సుప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధి పొందింది. ఎంత ప్రసిద్ధి పొందిందంటే కాశీ, శ్రీశైలం క్షేత్రాలకు చెందిన పురోహితులు మిడుతూరులో నివాసముంటున్న బ్రాహ్మణులతో కలిసి వెళ్లేవారని ప్రతీతి. ఇంతటి విశిష్టమైనటువంటి చరిత్ర కలిగిన దేవాలయానికి 117 ఎకరాల మాన్యం ఉంది. ప్రతి యేడాది





దేవాలయం మాన్యం వేలంపాట ద్వారా లక్షల్లో ఆదాయం సమకూరుతుంది. దేవదునికి సేవలు చేసే ప్రతిఒక్కరికీ ప్రత్యేక మాన్యం ఉంది. ఆయకట్లు ఉన్నారు. ఎవరు ఉచిత సేవ చేయాల్సిన అవసరం లేకుండా ప్రత్యేక మాన్యాలు ఉన్నాయి. దేవాలయాన్ని పరిశుభ్రం చేసే వారికి, ఉత్సవమూర్తుల పల్లకి మోసే వారికి, రజకులకు, నాయి బ్రాహ్మణులకు, బలి జంతువుల కోసం, దూదేకుల వారికి ఇలా సేవ చేసే ప్రతిఒక్కరికీ మాన్యం ఏర్పాటు ఉంది. కానీ..

2లో

---

# పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం; ఎమ్మెల్యే కాటసాని

**- ఒండుట్లలో గడపగ డపకు మన ప్రభుత్వం కార్యక్రమం**



**గడివేముల, డిసెంబర్05, ప్రభాతవార్త;** రాష్ట్రంలో పేదల అభివృద్ధి కోసం నిరంతరం ఆలోచించేది రాష్ట్ర సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారంనాడు మండలంలోని ఒండుట్ల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సమస్యలు తెలుసుకుని ప్రజల వద్దకే పాలన సాగిస్తునన జగనన్నను మరోమారు సీఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. వైద్యం, విద్య, వ్యవసాయ రంగాలకు జగనన్న అత్యధిక ప్రాధాన్యతనిచ్చారని, విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని వివరించారు. ఆస్పత్రులను అభివృద్ధి చేశరని, విలేజ్ హెల్త్ క్లీనిక్‌లను ఏర్పాటు చేశరని, ఫ్యామిఈ డాక్టర్ కాన్సెప్ట్ తీసుకొచ్చి రోగుల ఇళ్ల వద్దనే వైద్యసేవలు అందజేస్తున్నార న్నారు. అదేవిధంగా నాడు-నేడు పథకంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేకలు మార్చేశరని, ప్రయివేట్ పాఠశాల లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు ఆర్మీ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ నాగమద్దమ్మ, మండల వైసీపీ కన్వీనర్ శివరామిరెడ్డి, వైసీపీ నాయకులు ఒండుట్ల రవీంద్రనాథ్‌రెడ్డి, గని ఆనంద్‌రెడ్డి, మేఘనాథ్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, బండపల్లి రమేష్, మండల ఉపాధ్యక్షులు కాలునాయక్, ఆర్‌బీకే చైర్మన్ పుల్లయ్య, కొర్రపోలూరు సుబ్బారెడ్డి, ప్రజ్ప్రరతినిధులు, సర్పంచులు, ఎంపీటీసలు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

---

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు



**ఆదోని రూరల్,డిసెంబరు 5,ప్రభాతవార్త** రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో రోడ్ సేఫ్టీ సమావేశం సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి భద్రత కోసం అధికారులు కృషి చేయాలని,ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. వాహనదారులు భద్రత కోసం ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలన్నారు. ఓవర్ లోడ్,ఓవర్ స్పీడ్ వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రోడ్ సేఫ్టీ సంబంధించిన నిబంధనలను వాహనదారులకు అవగాహన కల్పించి ప్రమాదాలకు గురికాకుండ ప్రజలకు తెలియజేయాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించని వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ శివ నారాయణస్వామి, ఆర్టీఓ నాగేంద్ర,మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ షిశిర దీప్తి,ఆర్టీసి డిపో మేనేజర్ మహమ్మద్ రఫీ,మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ అనుపమ,నేషనల్ హైవే ఏఈ శ్రీహరి,పోలీసు,రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## అప్పుల బాధతో..
# రైతు ఆత్మహత్య

**వెల్దుర్తి,డిసెంబర్5,ప్రభాతవార్త** మండల పరిధిలోని పుల్లగుమ్మి గ్రామంలో సోమవారం అప్పుల బాధతో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల మేరకు చాకలి మధుశేఖర్ తనకున్న ఎకరా పొలంతో పాటు తన తమ్ముడు మధుసూధన్ వద్ద అర ఎకరా పొలం కౌలుకు తీసుకొని సాగుచేస్తూ కుటుంబాన్ని పోషించుకు నేవాడు.గత 4 సంవత్సరాలుగా సకాలంలో వానలు కురవక పంటలు పండక పంటల సాగుకై చేసిన అప్పు దాదాపుగా రూ.5లక్షలు రుపాయలకు చేరుకుంది.తన భార్య లక్ష్మీదేవికి ఈ అప్పు ఎలా తీర్చాలో అని చెప్పే వాడని కుటుంబసభ్యులు తెలిపారు.దీంతో జీవితంపై విరక్తి చెందిన చాకలి మధుశేఖర్(32)ఇంట్లో ఎవరు లేని సమయంలో స్లాప్ కడ్డీకి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకు న్నాడు. కూలీపనులకు ఉదయం వెళ్లి ఇతని భార్య లక్ష్మీదేవి సాయంకాలం ఇంటికి వచ్చి చూసే సరికి ఉరితాడుకు వేలాడుతూ తన భర్త కనపడగా ఆమె భయబ్రాంతులకు గురై తనమరిది,బావలను పిలు వగా వారువచ్చి ఆమెతో కలిసి కిందకుదింపి చూడ గా చనిపోయి ఉన్నాడన్నారు. కుటుంబ సభ్యులంతా అతని మృతదేహాంను పోస్టుమార్టం నిమిత్తం వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం మృతుని భార్య సి.లక్ష్మీ దేవి చేసిన ఫిర్యాదు మేరకు పోలీ సులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



---

# భీకరించి తుస్ మన్న.. మిచాంగ్ తుఫాన్..!

**: జిల్లా వ్యాప్తంగా 171.8యంయం**
**: నిరాశ చెందిన శనగరైతులు**
**: జాగ్రత్త పడ్డా వరి రైతులు**

2లో



**రాష్ట్ర వ్యాప్తంగా 8 జిల్లాల్లో మిచాంత్ తుపాన్ ఎంతో బీకరించింది గాని నంద్యాల జిల్లాకు చేరుకోలేక తుస్ మంది. జిల్లా వ్యాప్తంగా కేవలము 171.8యంయం మాత్రమే కురిసింది.జిల్లా వ్యాపత్తంగా లక్షల ఎకరాల్లో రైతులు రబీ పంటలు సాగు చేయలేదు. అక్టోబరు నవంబరు మాసాల్లో తమ పొలాల్లో రసాయన ఎరువులు విత్తుకుని పంట సాగు చేయడానికి పిద్ధము అయ్యారు. అయితే వర్షాలు రైతుకలు మొండి చెయ్యి చూపాయి. గతంలో రుతుపవనాల మీద అదార పడే రైతన్నలు చాలా కాలం నుండి రుతుపవానల మీద అదరపడము మాని వేసి తుపాన్‌లు ఎపుడు వస్తాయే అనే ఎదురు చూసే స్థితికి వచ్చారు.**

**నంద్యాల, డిశంబరు5, ప్రభాతవార్త ప్రతినిధి:** అక్టోబరు మాసములో అమవాశ దసరా పండుగల సమయంలో వర్ోసలు వస్తాని ఎదురు చూటడము వారి వంతు అయింది తీర అక్టోబరు లేదు. నవంబరులో తుపాన్‌లు వచ్చాయి కాని నంద్యాల జిల్లాకు అవి కూడా హేందు ఇవ్వడము జరిగింది.దీనితో నూటికి 90శాతము మంది రైతులు రబీ పంటలు సాగు చేయలేదు. అరకొరగా కొందరు మాత్రమే మొండి దౌర్యంతో ఒట్టి పొలంలో విత్తనాలు పోశారు.వారి మొండికి భూమాత కనికరించి మొలకలను చూపించింది గాని అవి తీరా భూమిలో తేమ శాతము తక్కువ కావడము ఎలా అయితే మొలకెత్తాయో అలాగే ఒంటి మొక్కతోనే నిలబడి వర్షము కోసం ఎదురుచూశాయి.అలాగే కొందరు విత్తనాలు వేయని రైతులు తుఫాన్‌లు ఎప్పుడు అనుకూలిస్తాయి శనగ సాగు ఎపుడు చేయాలని ఎదురు చూస్తున్న తరుణంలో...

---

## ఏపి టూరిజం ఐకానిక్ బ్రిడ్జి ప్రదేశాలను..
# పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**కొత్తపల్లి,డిసెంబర్ 5,ప్రభాతవార్త:** మండలాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కపిలేశ్వరం వద్ద ఏపి టూరిజం ఏర్పాటుకు స్థలం, ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణ ప్రదేశాలను పరిశీలించారు. అదే విధంగా సంగమేశ్వర ఆలయానికి చేరుకొని వేపదారు శివలింగానికి విశేష పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం సంగమేశ్వరం వద్ద పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ఏపి టూరిజంను ఏర్పాటు చేస్తుందని దాని కోసం స్థల పరిశీలన చేశామన్నారు. పర్యాటకంగా ఈ ప్రదేశం ఎంతో అభివృద్ధి సాధిస్తుందన్నారు. త్వరలో ఏపి టూరిజం ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అదే విధంగా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నిర్మించ బోతున్న 167కె జాతీయ రహదారి ప్రదేశాలను రెండు రాష్ట్రాల మధ్య నిర్మించబోతున్న ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణ ప్రదేశాలను పరిశీలించామన్నారు. అదే విధంగా మార్గమధ్యలో లింగాపురం గ్రామంలో రేషన్ బియ్యం పంపిణిని తనిఖీ చేశారు. యం.డి.యూ.ఆపరేటర్లు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అంధిస్తున్న సరుకులన్నింటిని అందరికి అందేలా చూడాలని అలాగే కొలతలలో ఎటువంటి లోపాలు లేకుండ చూడాలన్నారు. వీరి వెంట ఆర్డీఓ యం.దాసు, తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఆర్.ఐ. జాహంగీర్‌బాష, సర్వేర్ అనూష, వి.ఆర్వోలు మోలాలి, రామసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.



# బ్లాక్ మార్కెట్‌కు వెళ్లున్న.. రేషన్ బియ్యం..!

(మొదటి పేజీ తరువాయి ) : కర్నూలు నగరంలోని కలెక్టరేట్ కార్యాలయం వెనుక భాగంలో రేషన్ బియ్యానికి సంబంధించిన గోడౌన్ ఉంది. గోడౌన్ నుంచి చౌక దుకాణాలకు, హాస్టళ్లకు, అంగన్‌వాడి స్కూల్లకు రేషన్ వెళుతుంది. అదే క్రమంలో మంగళవారం ఉదయం సదరు గోడౌన్ నుంచి 256 రైస్ ప్యాకెట్లతో లారీ బయలుదేరింది. బస్టాండ్ వెనుక భాగంలో ఉన్న 113వ నెంబర్ రేషన్ షాపు ముందు ఆగింది. ఆ రైస్ ప్యాకెట్స్ అక్కడ అన్లోడ్ చేశారు. అంటే ఆ స్టోర్‌కు సంబంధించిన మంత్లీ రేషన్ కాదు. మంత్లీ రేషన్ ఇప్పటికే వచ్చింది.. అయిపోయిందట. తాజాగా వచ్చిన రైస్ ప్యాకెట్లు టేక్ హోమ్ రైస్ ప్యాకెట్లు. అంటే అవి అంగన్వాడి స్కూళ్లకు లేదా హాస్టల్స్‌కు తరలించే బియ్యం. మరి ఆ బియ్యం కర్నూలు నగరంలోని 113వ నెంబర్ రేషన్ షాపులో ఎందుకు దింపారు అనేది ఇక్కడ ప్రధాన విషయం. రైస్ బయటకు తీసుకువచ్చి ఎక్కడైనా స్టోర్ చేసి... రాత్రి సమయాల్లో బ్లాక్ మార్కెట్కు తరలిస్తారనేది ఒక వాదన. అదే విధంగా గోడౌన్ నుంచి రైస్ ప్యాకెట్లు బస్టాండ్ సమీపంలో ఉన్న స్టోర్లో దింపారు. అక్కడనుండి కర్ణాటక లేదా తెలంగాణ రాష్ట్రాల్లోని బ్లాక్ మార్కెట్ కు తరలిపోతాయని విమర్శలు ఉన్నాయి. ఏది ఏమైనా హాస్టళ్లకు వెళ్లాల్సిన బియ్యం రేషన్ షాపులో ఉండడం బ్లాక్ మార్కెట్ మాయలో ఒకటని స్పష్టంగా తెలుస్తుంది. ఇలాంటి మాయలు ప్రతినెల జరుగుతాయని చర్చ జరుగుతుంది. హాస్టళ్లకు తరలించే బియ్యం తక్కువ మోతాదులో హాస్టళ్లకు తరలిస్తారని మిగిలిన బియ్యానికి వార్డెన్లు డబ్బు తీసుకుంటారని విమర్శలు ఉన్నాయి. అలా వార్డెన్లకు తక్కువ ధర చెల్లించి ఎక్కువ ధరకు ఆ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తారని వాదన ఉంది. అదేవిధంగా రేషన్ షాపులకు ఇచ్చే బియ్యం తూకం వేయడంలోనూ గోడౌన్‌లో చేతివాటం ప్రదర్శిస్తారని... తద్వారా ప్రతినెల భారీ ఎత్తున బియ్యం మిగులుతాయని ఆ ఆ బియ్యాన్ని కూడా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తారనే వాదన ఉంది. కేవలం బియ్యం మాత్రమే కాక అక్కడికి వచ్చే చక్కెర, కందిపప్పు, రాగులు తదితర వస్తువులను కూడా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారనే విమర్శలు బాగా వినిపిస్తున్నాయి.

కలెక్టరేట్ కార్యాలయం వెనకవైపు ఉన్న రేషన్ గోడౌన్ నుంచి బియ్యం పాణ్యం, హుసేనాపురం, బి.క్యాంప్ లలోని బీసీ హాస్టల్స్‌కు వెళ్తున్నాయని... వర్షం వస్తుందనే అనుమానంతో 113వ నంబర్ రేషన్ షాపులో అన్‌లోడ్ చేశామని అధికారులు చెబుతున్నారు. ఇక్కడ గమనించాల్సిన ముఖ్యమైన విషయాలు ఏమిటంటే సదరు మూడు హాస్టళ్ల నంద్యాల రూట్‌లో ఉన్నాయి. అంటే సికాంప్ వైపుగా వెళ్లే మార్గంలో వెళ్తాయి. అయితే 113వ నంబర్ రేషన్ షాపు ఆర్టీసీ బస్టాండ్‌కు అతి సమీపంలో ఉంది. అటువైపు ఈ హాస్టల్స్‌కు సంబంధించిన ఎలాంటి రూట్ లేదు. అంతేగాక గోడౌన్ నుంచి వెళ్లిన లారీలోని బియ్యం 113 నెంబర్ స్టోర్‌లో అన్లోడ్ చేయడానికి సుమారు రెండు గంటల సమయం పడుతుంది. 113వ నెంబర్ స్టోర్ నుంచి తిరిగి రైస్ గోడౌన్‌కు రావడానికి 20 నిమిషాలు మాత్రమే సమయం పడుతుంది. దీంతో వర్షం పడుతుందని అధికారులు చెప్పే సమాధానంకు పొంతన కుదరడం లేదు. మరో విషయం స్టోర్ డీలర్లు కక్షపూరితంగా తనపై బురద చల్లేందుకు ఇలా చేస్తున్నారని చెబుతున్నారు. అయితే రేషన్ గోడౌన్ నుంచి బియ్యం బయటికి తరలించింది స్టోర్ డీలర్లు కాదని... అలా బ్లాక్ మార్కెట్కు తరలి వెళ్తున్న రైస్‌ను మాత్రం పట్టించారని అధికారులు గుర్తుంచుకుని మాట్లాడటం లేదని అర్థమవుతోంది. అంటే తప్పును కప్పిపుచ్చుకునేందుకు స్టోర్ డీలర్లపై అపవాదు వేస్తున్నారో... లేక ఇలాంటి వ్యవహారాలలో సహకరించాలని సూచిస్తున్నారో అర్థం కావడం లేదు.

**వివరణ...** రేషన్ రైస్ తప్పుడు మార్గంలో స్టోర్‌లో నిల్వ చేయడంపై గోడౌన్ ఇన్చార్జి నస్రీన్‌ను ప్రభాతవార్త వివరణ కోరడం జరిగింది. గోడౌన్ నుంచి 256 రైస్ ప్యాకెట్లు లారీ నెంబర్ 3635లో బయటకు వెళ్లాయని ఆమె వివరించారు. అయితే ఆ బియ్యం పాణ్యం, హుసేనాపురం, బికాంప్‌లలోని మూడు బీసీ హాస్టళ్లకు తరలిస్తున్నామని ఆమె చెప్పారు. అయితే నగరంలోని 113 నెంబర్ స్టోర్‌లో ఎందుకు దింపారు అనే ప్రశ్నకు కూడా సమాధానం ఇచ్చారు. గోడౌన్ నుంచి రైస్‌తో లారీ బయలుదేరిందని, వర్షం పడుతుందన్న అనుమానంతో సదరు బియ్యాన్ని 113వ నెంబర్ రేషన్ షాపులో దించామని వివరించారు. కాగా ఇవన్నీ కొందరు స్టోర్ డీలర్లు కక్షపూరితంగా చేస్తున్న వ్యవహారాలని ఆమె పేర్కొన్నారు. తనపై బురద చల్లేందుకే స్టోర్ డీలర్ల అసోసియేషన్ నాయకులు ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆమె వివరించారు.

## తేదేపాతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం - బీసీ ఇందిరారెడ్డి

– బనగానపల్లెలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

**బనగానపల్లెరూరల్,డిసెంబర్5,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేదల సంక్షేమంతోపాటు రాష్ట్రాభివృద్ధి తేదేపాతోనే సాధ్యమవుతుందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి అన్నారు.మంగళవారం పట్టణంలోని 2వ వార్డు పరిధిలో గల పంచమపేట,ఎన్‌జీవోస్‌కాలనీల్లో బీసీ ఇందిరారెడ్డి ఆధ్వర్యంలో తేదేపా నంద్యాల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య,2వ వార్డు మెంబర్ లాయన్ నాగేంద్రారెడ్డిల అధ్యక్షతన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగానే ఆమె ఇంటింటికి తిరుగుతూ తేదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్మాత్మకంగా రూపొందించిన సూపర్‌సిక్స్ పథకాలతో ఉన్న మినిమేనిఫెస్టోను ప్రజలకు అందజేసి వాటి ప్రయోజనాలను వివరించారు.అదే విధంగా ఆయా కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని తేదేపా అధికారంలోకి వచ్చాక వాటన్నింటిని పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ తేదేపా అధినేత చంద్రబాబు నాయుడు పేద ప్రజలకు న్యాయం జరగాలని సూపర్‌సిక్స్ పథకాలతో కూడిన మినిమేనిఫెస్టోను ఇటీవలే ప్రకటించడం జరిగిందన్నారు.ఈ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి రూ.1.22లక్షల లబ్ది చేకూరనుందని తెలిపారు.సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా మహాశక్తి పథకం ద్వారా 18సంవత్సరాల నుండి 59సంవత్సరాలలోపు మహిళలకు నెలకు రూ.1500లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్,బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం,టీడీపీ పట్టణ అధ్యక్షులు దూదేకుల ఖాసీం బాబు,టిప్‌టాప్ కలాం,వెల్‌కమ్ ఫోటోస్టూడియో అల్తాఫ్,బొబ్బల రామమద్దిలేటిరెడ్డి,నుసి విష్ణువర్ధన్‌రెడ్డి,కొణిదేల పుల్లారెడ్డి,కార్పెంటర్ షబ్బీర్,రమణ,ఇస్మాయిల్‌ఖాన్,యనకండ్ల బాలతిమ్మారెడ్డి,మీరాపురం నాగిరెడ్డి,అహమ్మద్ హుస్సేన్,యనకండ్ల ఖాదర్ తదితర టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉచిత గ్యాస్ సిలిండర్‌లను సద్వినియోగం చేసుకోవాలి ; వెల్లాల మధుసూదనశర్మ



**ఆదోనిటౌన్, డిసెంబర్05, ప్రభాతవార్త;** ఉచిత గ్యాస్ సిలిండర్‌లను సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్సీపీ జిల్లా నాయకులు వెల్లాల మధుసూదనశర్మ కోరారు. ఈ మేరకు మంగళవారం ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు పంజరాపోల్ కాలనీలో దీపం పథకం ద్వారా మంజూరైన ఉచిత గ్యాస్ సిలిండర్‌లు, స్టౌవ్, రెగ్యులేటర్‌లను వైఎస్సార్సీపీ జిల్లా నాయకుడు వెల్లాల మధుసూదనశర్మ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికైనా ఇంతవరకు రేషన్‌కార్డు ఆధార్ కార్డు ద్వారా గ్యాస్ కనెక్షన్ లేకుండా ఉంటారో అలాంటి వారందరూ వలంటీర్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే తప్పకుండా ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని నిరుపేద మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురువ రవికుమార్, అబ్రహం, అగ్గి రాముడు, తిక్కన్న, సులోచనమ్మ, దీపమ్మ, వలంటీర్లు మునిస్వామి, తిమ్మప్ప, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఆస్తి తగాదాలో కొడుకు పై తండ్రి దాడి

**బేతంచెర్ల,డిసెంబర్5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగమల్లకుంట గ్రామానికి చెందిన ఉల్లి చిన్నయ్య ఆస్థి అడిగినందుకు తండ్రి కృష్ణుడు,అన్న పెద్దయ్యలు దాడి చేశారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ శివశంకర్ నాయక్ మంగళవారం తెలిపారు.తండ్రి ఆస్తిలో తనకు రావాల్సిన వాటాను అడగడంతో తన తండ్రి కృష్ణుడు,పెద్దయ్య,వారి బంధువులు దాడిచేసి తీవ్రంగా గాయపరిచారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు.

## భీకరించి తుస్ మన్న.. మిచాంగ్ తుఫాన్..!

(మొదటి పేజీ తరువాయి ) : ఈనెల 4,5 తేదిల్లో బారీ అతిబారీ భీకర వర్షాలు కురుస్తాయనివాతలావరణ శాఖ ముందస్తు ప్రకటనలు జారీ చేసింది.దీనితో విత్తనాలు వేయని రైతుల్లో అశ రేకెతించింది.అలాగే అరకొరగా సాగు చేసిన రబీ రైతుల్లో అశరేపాయి.అయితే వరి సాగు చేసిన రైతులు మాత్రము చేతిక వచ్చిన పంట నాశనము కాకుండా వరి కుప్పలపై పట్టలు కప్పుకుని చాలా జాగ్రత్త పడ్డారు. అయితే ఇంకా కోత కోయని వరి పొలాలు కాస్త దెబ్బతిన్నాయి తప్ప వారు మాత్రము ముందస్తు హెచ్చరికతో ముందు చూపుతో వ్యవహించారు.రాష్ట్రంలోని తిరుపతి, నెల్లూరు కోస్తా బాపట్ల, పశ్చిమ గోదావరి ప్రకాశ్మఉ జిల్లాలను మిచాంగ్ తుఫాన్ అతలాకుతలము చేసింది కాని దగ్గరలో ఉన్న నంద్యాల జిల్లాకు వచ్చే సరికి తుస్ మన్నది.నంద్యాల జిల్లా ఒక్క శ్రీశైలం మాత్రము 40.4యంయం నమోదు కావడము జరిగింది. అయితే అదికూడా ప్రకాశంకు అతి చేరువలో ఉంది కాబట్టి అక్కడ అంతా నమోదు అయింది,అలాగే చాగమర్రిలో 14.4,యంయం, రుద్రవరములో 12.2యంయం, సంజామల 10.4యంయం, మహానందిలో 9.4యంయం, నందికోట్కూలో 9.2యంయం, డోన్‌లో 8.4యంయం,ఉయ్యాలవాడలో 7.6యంయం, అళ్లగడ్డలో 6.2యంయం, కొలిమిగుండ్లలో 6.2యంయం, కోవెలకుంట్లఓ 5.0యంయం, బేతంచెర్లల్లో 4.8యంయం, దొర్నిపాడులో 4.6యంయం,మిడుతూరులో 4.2యంయం, గోస్పాడులో 4.0యంయం, వెలుగోడులో 3.2యంయం, అవుకులో 3.2యంయం, బండిఅత్మకూరులో 2.8యంయం, శిరువెల్లఓ 2.6యంయం నంద్యాలో 2.8యంయం, జూపాడుబంగ్లాలో 2.4యంయం, పాణ్యంలో 2.0యంయం, బనగానపల్లెలో 1.8యంయం, గడివేములల్లో 1.4యంయం, పగిడ్యాలలో 1.2యంయం, కొత్తపల్లెలో 0.4యంయం, అత్మకూరులో 0.6యంయంపాములపాడులో 0.4యంయం, ప్యాపిలిలో 0 ఇలా భీకరించిన తుఫాన్ తుస్ మనడము జరిగింది.దీనితో శనగ రైతులు నిరాశ చెందడటము వారి వంతు అయింది. దీనితో 2023 సంవత్సరము నంద్యాల జిల్లా రైతులకు కరువు కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది.

## భూస్వామికి బాధలు..... దిబ్బగా మారిన దేవాలయ ఆవరణం

(మొదటి పేజీ తరువాయి ) : ఇన్ని ప్రత్యేకతలు ఉన్న దేవాలయం ఆవరణం దిబ్బను తలపిస్తుంది. ఎక్కడ చూసినా చెత్తా చెదారం, గడ్డి పెరిగి శిథిలావసకుఉ చేరిన దేవాలయంగా కనిపిస్తుంది. అంతేగాకుండా మేళతాళాలతో చేసే బిందెసేవ, దేవతామూర్తుల ఊరేగింపు ఒక వీధిలో వెళ్లకుండా నిలిచిపోయింది. దీనికి కారణం ఆ రహదారిపై నిరంతరం బురదనీరు నిల్వ చేరుతుందని, పల్లకితో నడవడానికి ఇబ్బందిగా ఉందని, ఆ ప్రాంతంలో ఊరేగింపు నిలిచిపోయింది. అయితే ఇటీవల ఆ రహదారిలో ఉత్సవమూర్తులు ఊరేగింపు కొనసాగాలని ఉద్దేశ్యంతో నూతన సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. ఇక ఆ రహదారికి ఇరువైపులా కాలువలు ఏర్పాటు అయితే సాంప్రదాయంగా ఆ వీధిలో ఉత్సవమూర్తుల ఊరేగింపు బిందెసేవ కార్యక్రమాలు తిరిగి మొదలయ్యే అవకాశంఉంది. ఇది ఇలా ఉండగా దేవాలయానికి శాశ్వత ఎండోమెంట్ అధికారి లేకపోవడం, ప్రస్తుతం ఉన్న ఎండోమెంటు అధికారికి పదుల సంఖ్యలో ఇతర దేవాలయాల బాధ్యతలు ఉండడం వల్ల ఆయన పూర్తిస్థాయిలో ఈ దేవాలయంపై దృష్టి సారించలేకపోతున్నాడు. మరోవైపు నాలుగు సంవత్సరాలుగా దేవాలయానికి ధర్మకర్త లేకపోవడం కూడా దేవాలయం ఆలనాపాలనపై ఆ ప్రభావం పడుతుంది. 100కు పైగా మాన్యం ఉండి లక్షల్లో ఆదాయం ఉండి ఇంతటి విశిష్టత కలిగిన దేవాలయం ఆవరణం అపరిశుభ్రతకు, చెత్తాచెదారానికి నిలయంగా మారింది. ఇప్పటికైనా ఎండోమెంటు అధికారులు, గ్రామపెద్దలు సమస్యల పరిష్కారానికి చొరవచూపాల్సిన అవసరం ఉంది. లేదంటే రోజురోజుకు సాంప్రదాయబద్ధంగా జరిగే దేవుని సేవలు కనుమరుగవుతాయి.

## అయ్యప్పస్వామి దేవాలయానికి రూ.2లక్షలు విరాళం

:- జర్నలిస్టు అంజి కుటుంబ సభ్యులకు అయ్యప్పస్వామి ఆశీస్సులు ఎప్పుడు ఉండాలి

**ఆలూరు,డిసెంబరు 5,ప్రభాతవార్త :** పట్టణంలోని జలకంఠేశ్వర స్వామి దేవాలయ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణానికి రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగి నరసింహులు భార్య సుశీల,కుమారుడు జర్నలిస్టు అంజి కుటుంబ సభ్యులు శ్వేత,హర్షవర్ధన్,మోక్షితలు రూ.2,00,116లు ఆలయ కమిటీ చైర్మన్ వైకుంఠం మల్లికార్జునచౌదరికి అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో తిరుపతి తర్వాత అంత భక్తి ఉన్న దేవుడు అయ్యప్పస్వామి అని సకల జనుల కష్టాలు,పాపాలు పోగొట్టేది అయ్యప్పస్వామి అన్నారు. ఆలూరు పట్టణంలో పెద్దసంఖ్యలో భక్తులు అయ్యప్పమాల ధరిస్తారని వారికి సేవ చేయడానికి రూ.కోటి అంచనాతో దేవాలయ నిర్మాణం చేపడుతున్నట్లు వారు తెలిపారు. జర్నలిస్టు అంజి కుటుంబ సభ్యులు స్వామి వారికి ఇంతపెద్దమొత్తంలో విరాళం అందచేశారని వారికి ఆ అయ్యప్పస్వామి ఎల్లప్పుడు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి నాగరాజు,కిట్టు,రాముయాదవ్,సూరి,వెంకి,రాజులు పాల్గొన్నారు.

## అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

:-వైసిపి మండల అధ్యక్షులు గుర్రెడ్డి భీంరెడ్డి

**సూగూరు(మంత్రాలయం),డిసెంబర్ 5,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అర్హతే ప్రమాణికంగా అందిస్తున్నామని వైసిపి మండల అధ్యక్షులు గుర్రెడ్డి భీంరెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని సూగూరు గ్రామంలో వైనీడ్ ్స ఏపికి జగన్ అనే కార్యక్రమం నిర్వహించారు.స్థానిక సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు.స్థానిక సమస్యలను ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.గ్రామంలో నేటివరకు సుమారు రూ.26.84 కోట్లు వివిధ సంక్షేమ పథకాల రూప ంలో ప్రజలకు అందించామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మణిమంజరి సర్పంచ్ శంకరమ్మ,ఉప సర్పంచ్ గోపినాథ్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాన గంధర్వుడికి ఘననివాళి



**బనగానపల్లెరూరల్,డిసెంబర్5,ప్రభాతవార్త:** ఘంటసాల 101వ జయంతి వేడుకలను బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బీసీ గుర్రెడ్డి కాంప్లెక్స్ ఆవరణంలో గల బీసీ రాజారెడ్డి కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. అదే విధంగా ఘంటసాల ఆలపించిన మధురగీతాలు అజరామరమని మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు.ఇందులో భాగంగానే ప్రముఖ గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు 101వ జయంతి వేడుకలను మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి కార్యాలయం నందు టీడీపీ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు.ముందుగా బీసీ రాజారెడ్డి ఘంటసాల చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగాన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ సంగీత సాహిత్య ప్రియుల్లో నేటికి చెరగని ముద్ర వేసుకున్న ఘంటసాల ఆలపించిన ఆణిముత్యాలను,మధుగీతాలను గుర్తు చేశారు.ఉమ్మడి విజయనగరం జిల్లాలో నిరుపేద కుటుంబంలో ఘంటసాల వెంకటేశ్వరరావు జన్మించారని,కటిక పేదరికం అనుభవిస్తూ తన పాటలతో జీవనం గడిపేవారని తెలియజేశారు.అన్నమయ్య తరువాత ఆ ఏడుకొండల వెంకటేశ్వరస్వామి ఎదుట కూర్చొని పాటలు పాడిన ఘనకీర్తి ఘంటసాలకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్,టీడీపీ పట్టణ అధ్యక్షులు దూదేకుల ఖాసీంబాబు,బనగానపల్లె నియోజకవర్గం ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం,టిప్‌టాప్ కలాం,వెల్‌కం ఫోటోస్టూడియో అల్తాఫ్,సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నల్లమలలో చెంచు గిరిజనుల బ్రతుకుల దీనగాధ వర్ణతీతం

**ఆత్మకూరు డిసెంబర్5,ప్రభాతవార్త:** నల్లమలలో జీవనం కొనసాగిస్తున్న చెంచు గిరిజనుల బ్రతుకుల దీనగాధ వర్ణతీతంగా మారిందని గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు జవహార్‌నాయక్ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక ఆధార్ కార్డులు లేక, ఆధారం లేక రోడ్డుపై బిక్షాటన చేస్తూ జీవనం కొనసాగిస్తున్న చెంచుల కుటుంబాలకు ప్రభుత్వ ఆదరణ కరువైందని వివరించారు. రుద్రకోడూరు చెంచు గూడెంలో పుట్టి పెరిగిన గుళ్ల ఈదమ్మ ఆమె కుటుంబ సభ్యులు గుళ్ళ వెంకటేష్, మూగెమ్మ, అంకమ్మ, 2007 సంవత్సరంలో జీవనోపాధి కోసం గుంటూరు జిల్లాలోని వెల్దుర్తి మండలం గంగిరెడ్డి కుంట చెంచు కాలనికి వలస వెళ్లిందని తెలిపారు. 2014 సంవత్సరం నుంచి రుద్రకోడూరు చెంచు గూడెంలోనే జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ఆధార్ కార్డులు లేక ప్రభుత్వ పాలకులు పట్టించుకోక నల్లమల అడవి చుట్టు ప్రాంతాలలో చెంచు గిరిజనులు దీన స్థితిలో బ్రతకడం జరుగుతుందని వివరించారు. జిల్లా అధికార యంత్రాంగం చెంచు గిరిజనులపై అవసరమైన వారికి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు ఓటరు కార్డులు నమోదు చేసి సొంత గృహాలు నిర్మించి జీవనోపాధి కల్పించి అని రకాల సంక్షేమ పథకాలు లబ్ది చేకూర్చే విదంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

## ఉపాధి హామీ పనుల పై సామాజిక తనిఖీ

**పత్తికొండ,డిసెంబర్5,ప్రభాతవార్త:** పత్తికొండ మండలంలో వివిధ గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పనుల పై జిల్లా పీడీ అమర్‌నాథ్‌రెడ్డి మంగళవారం సామాజిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక తనిఖీలో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామసభలు ఏర్పాటుచేశామని మండలంలో ఇప్పటి వరకు రూ.13కోట్ల విలువైన ఉపాధి హామీ పనులు చేపట్టామని ఆయన తెలిపారు.2022-23లో జరిగిన పనుల్లో మండలంలోని చక్రాల గ్రామంలో రూ.3,875లు రికవరీ చేయాల్సి ఉందని,చిన్నహుల్తి రూ.2వేలు,దేవనబండ రూ.1290,హోసూరు రూ.4180లు,జూటూరు రూ.1000లు,మండిగిరి రూ.1000లు,నలగదొడ్డి రూ.30,623లు,పందికోన రూ.5,730లు,పత్తికొండ రూ.6,664లు,పెద్దహుల్తి రూ.916లు,పులికొండ రూ.3వేలు,పుచ్చకాలమాడ రూ.1737లు మొత్తం రూ.73,690లు రికవరీ చేయాల్సి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణదాస్,ఎంపిడివో కవిత,ఏపీవో వెంకటేశ్వర్లు,టెక్నికల్ అసిస్టెంట్లు,వీఏలు,ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో నారాయణ విద్యారుల ప్రతిభ



**కర్నూలు విద్య, డిసెంబరు 5, ప్రభాతవార్త:** మూడవ దక్షిణభారతదేశ కరాటే ఛాంపియన్ షిప్ 2023 పోటీల్లో స్థానిక మాధవనగర్‌లోని నారాయణ పాఠశాల విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం కైవసం చేసుకున్నారని ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన కార్య క్రమంలో హైస్కూల్ కో ఆర్డినేటర్ భాగ్యలక్ష్మీ పాల్గొని బంగారు పతకం సాధించిన విద్యార్థి విశ్వేష్‌ను స్కూల్ ఏజిఎం రమేష్‌కుమార్ అదేశాల మేరకు కో ఆర్డినేటర్ అభినందించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నగరంలో జరిగిన కరాటే పోటీలకు ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుండి విద్యార్థులు హాజరయ్యారని ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు 7న తెలంగాణ జాతీయ పోటీలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ దుర్గా లక్ష్మీ, ఏడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ముస్లిం నాయకుల సమస్యలు అడిగి తెలుసుకున్న కృష్ణమ్మ

**ఆదోని రూరల్,డిసెంబరు 5,ప్రభాతవార్త :** పట్టణ తెలుగుదేశం పార్టీ ముస్లిం నాయకుల సమస్యలను టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ అడిగి తెలుసుకున్నారు. మంగళవారం పట్టణంలోని మేదర్ మసీద్,కునీమొహల్లా వార్డు ముస్లిం మైనార్టీ నాయకుడు సైనుల్లా అల్తాఫ్ హుస్సేన్,కునీమొహల్లా మాజీ డీలర్ జాఫర్ హుసేన్,2014 మున్సిపల్ ఎన్నికల్లో తెదేపా తరుపున పోటీ చేసిన ఆసిఫ్‌లను నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెదేపా ముస్లిం మైనార్టీలు రాజకీయంగా ఎదగాలన్నారు. ఈ విషయం తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు,జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్,రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుల దృష్టికి తెలియజేశా నన్నారు. పట్టణంలో తెదేపా జెండా ఎగరవేయాలన్నారు. సైనుల్లా అల్తాఫ్ హుసేన్,జాఫర్ హుస్సేన్,ఆసిఫ్‌లు చురుకైన కార్యకర్తలుగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు,వడ్డేమాన్ గోపాల్,మాజీ ఎంపిపి మురళీ,పట్టణ ముస్లిం మైనార్టీ నాయకుడు సాదిక్‌వలి,నాగేంద్ర,ఇందిరానగర్ వీరేష్,భరత్‌కుమార్ తదితరులున్నారు.

## యాగంటి క్షేత్రాన్ని దర్శించుకున్న గుండం శేషిరెడ్డి

**బనగానపల్లె,డిసెంబర్5,ప్రభాతవార్త:** ప్రముఖ పారిశ్రామికవేత్త,వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి మంగళవారం బనగానపల్లె మండలంలోని యాగంటి క్షేత్రాన్ని దర్శించుకున్నారు.గుండం శేషిరెడ్డి ఆలయం వద్దకు చేరుకోగానే ఆలయ అర్చకులు,సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.అనంతరం గుండం శేషిరెడ్డి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.యాగంటి ఉపలయాలను కూడా ఆయన దర్శించుకున్నారు.అర్చకులు ఆలయ మర్యాదలతో గుండం శేషిరెడ్డిని సత్కరించి తీర్థప్రసాదాలు అందించి వేద ఆశీర్వచనం చేశారు.ఈ కార్యక్రమంలో కాటసాని పుల్లారెడ్డి,జగదీశ్వరరెడ్డి,మన్నెం రాంబాబు,శ్రీకాంత్,వంశీ,ఆలయ అర్చకులు కిషోర్ శర్మ,మహేష్ శర్మ,సత్యనారాయణ శర్మ,లోకనాథ్ శర్మ,దేవుడు,ప్రవీణ్ శర్మ,ఆలయ సిబ్బంది ప్రసాద్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలు బడిలో ఉండాలి : ఎంఈవో స్వరూప

**బనగానపల్లె,డిసెంబర్5,ప్రభాతవార్త:** బడిఈడు పిల్లలు తప్పనిసరిగా బడిలోనే ఉండాలని మండల విద్యాధికారిణి స్వరూప,మండల వైఎస్సార్ క్రాంతి పథకం ఏపీఎం తిరుపాల్‌రెడ్డిలు తెలిపారు.మంగళవారం వారు పొదుపు మహిళల సహకారంతో బనగానపల్లె పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పెట్రోల్ బంకు కూడలి వద్ద మానవహారంగా నిర్వమించారు.ఈ సందర్భంగా ఎంఈవో స్వరూప,ఏపీఎం తిరుపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో వంద శాతం బడిఈడు పిల్లలు బడిలో చేరినట్లు ప్రకటింపబడిందని వారు తెలిపారు.బనగానపల్లె మండల పరిధిలో ఎవరైనా పిల్లలు బడికి వెళ్లకుండా ఉండకూడదని తల్లిదండ్రులు వారి పిల్లలను తప్పనిసరిగా బడికి పంపాలన్నారు.నంద్యాల జిల్లాలో బడిఈడు పిల్లలు బడిలో పూర్తిగా చేరినట్లు ప్రకటింపబడినందున దీని పై థర్డ్ పార్టీ వెరిఫికేషన్ ఉంటుందని తెలిపారు.జీఈఆర్ సర్వేలో ఎలాంటి లోటుపాట్లు వెల్లడికాకూడదని వారు తెలిపారు. వెరిఫికేషన్ తరువాత తగిన రికార్డులను థర్డ్‌పార్టీ వారు కేంద్ర ప్రభుత్వానికి తెలియపరుస్తారని దీనికి ప్రతిఒక్కరు సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో -2 శ్రీనివాసులు,వెలుగు సీసీ ప్రసాద్,సీఆర్‌పీ శివరామ్,మండలంలోని బుక్‌కీపర్స్ మరియు పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**వెల్దుర్తి,డిసెంబర్5,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు దక్కించుకొని ప్రభుత ్వ ఏర్పాటు చేసు ్తన్న సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖాదర్‌బాష ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు.ఈ సందర్భంగా ఖాదర్‌బాష మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏమి చెప్పిందో అది చేసి చూపిస్తుందన్నారు.ఎన్నికల హామీలను తూచ తప్పకుండా నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు.ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఏపిలో సైతం పూర్వవైభవం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పీకలబెట్టలో వైనీడ్స్ ఏపి జగన్ కార్యక్రమం



**పెద్దకడబూరు,డిసెంబర్ 5,ప్రభాత వార్త:** మండల పరిధిలోని పీకలబెట్ట గ్రామంలో సర్పంచ్ మూలింటి లక్ష్మి, మూకారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వైనీడ్ ్సఏపి జగన్ కార్యక్రమం నిర్వహి ంచారు.గత నాలుగేళ్ళ కాలంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సం క్షేమ పథకాల ఫ్లెకీ ్సని,పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ ప్రవేశపె ట్టిన సంక్షేమ పథకాలు బడుగు,బలహీన వర్గాలకు ఎంతో ఉపయోగపడ్డాయని ఇందువలన చాలామంది ఆర్థిక అభివృద్ధి చెందారన్నారు.వచ్చే 2024లో కూడా మరోమారు ముఖ్యమంత్రిగా జగన్ ఉంటారన్నారు.ప్రతి ఇంటికి వైసిపి సంక్షేమ పథకాలను తీసుకెళతామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మహాదేవమ్మ,వైసిపి నేత మహదేవ,ఉప సర్పంచ్ వీరేష్,నాగరాజు పంచాయతీ కార్యదర్శి,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి-తెదేపా

**వెల్దుర్తి,డిసెంబర్5,ప్రభాతవార్త :** చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుపడిందని మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తిలోని 6,9వ వార్డుల్లో వారు ఇంటింటికి తిరుగుతూ తెదేపా ప్రకటించిన పథకాలను వారు ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఈ కార ్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి,నాయకులు వీరభద్రుడు,బజారు,మెకానిక్ నారాయణగౌడ్,చిన్నగోపాల్‌గౌడ్, రాఘవేంద్రగౌడ్,సూరి,జనసేన బాబ్జి,రాంబాబు,మహేష్,ప్రసాద్,మోష,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

**--రత్నాపల్లి గ్రామస్తులు తెదేపాలో చేరిక...** మండలంలోని రత్నాపల్లి గ్రామస్తులు తెదేపా కార్యాలయంలో జిల్లాతెదేపా నాయకులు బొమ్మన శివశంకర్‌రెడ్డి మండల అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్ ఆధ్వర్యంలో తెదేపాలో చేరారు.వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.రాబోవు ఎన్నికల్లో తెదేపా విజయానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రామక్రిష్ణ, రమణ,పార్టీలో చేరిన రామమధు,అంజి,రాజశేఖర్,బాబు,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**దేవనకొండ,డిసెంబరు 5,ప్రభాతవార్త :** ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ బడేసాహెబ్,ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రామ్ లక్ష్మణ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉస్మాన్‌లు తెలిపారు. మంగళవారం స్థానిక కుంకనూరు టర్నింగ్ ఆటో స్టాండ్ నందు ఆటో కార్మికుల ఆధ్వర్యంలో ఈ నెల 9న కర్నూలులో జరిగే రాయలసీమ స్థాయి సదస్సు కరపత్రాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికుల పొట్టగొట్టే జీఓ 21,31లను వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ నెల 9న కర్నూలులో జరిగే రాయలసీమ జోన్ ఆటో కార్మికుల సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆటో నాయకులు మొండి వీరేష్, రామస్వామి,రంగడు,రవి,మల్లికార్జున,రామదాసు తదితర ఆటో యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

## కొణిదేలలో టిడిపి జనసేన ఆత్మీయ సమావేశం

**నందికొట్కూరు,డిసెంబర్ 5,ప్రభాతవార్త:** నందికొట్కూరు మండలం కొణిదేల గ్రామంలో టిడిపి రూరల్ కన్వీనర్ ఓబుల్‌రెడ్డి అధ్యక్షతన టిడిపి జనసేన ఆత్మీయ సమావేశం జరిగింది. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం నాయకులు నల్లమల రవికుమార్, ఓబుల్‌రెడ్డి మాట్లాడుతు వైసిపి పాలనలో రాష్ట్రం అంధకారంలోకి వెళ్ళిందని, పేద మధ్యతరగతి కుటుంబాలకు అన్యాయం జరిగిందని, జగన్‌మోహన్‌రెడ్డి నాలుగు ఏళ్ళ పాలనలో అక్రమాలు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు పెడుతు ప్రతిపక్షాలను వేధించడమే ధ్యేయంగా పెట్టుకున్నారని వారు తెలిపారు. జగన్‌ను గద్దె దించేందుకే జనసేన టిడిపి కలిసి పనిచేస్తున్నాయని, భవిషత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని అందరు కలిసికట్టుగా విజయవంతం చేయాలని, గ్రామ స్థాయిలో రాజకీయంగా ఎవరికి ఏ ఆపద వచ్చిన నేను ఉన్నానే భరోసా కార్యకర్తలకు నాయకులు భరోసా ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హారీష్‌రెడ్డి, జనసేన నాయకులు శివకుమార్, షేక్షావలి, భాస్కర్, వీరభద్ర తదితరులు పాల్గొన్నారు.

## గని కార్మికులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి - ఎస్ఐ రమేష్‌రెడ్డి



**కొలిమిగుండ్ల,డిసెంబర్5,ప్రభాతవార్త:** మిచౌంగ్ తుఫాన్ నేపథ్యంలో గని కార్మికులు,గనుల యజమానులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కొలిమిగుండ్ల ఎస్ఐ రమేష్‌రెడ్డి సూచించారు.తుఫాన్ ప్రభావంతో విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.నాపరాతి గనుల్లో ఎక్కువగా విద్యుత్ యంత్రాలతోనే పనులు చేస్తారని గని కార్మికులు సేఫ్టీ నిబంధనలు పాటించాలని సూచించారు.తడిచిన విద్యుత్ స్తంభాలను ముట్టుకోరాదని విద్యుత్ బోర్డులను వైర్లను తాకే సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానంగా గనుల్లో పనిచేసే సమయంలో చేతులు, కాళ్లకు ప్లాస్టిక్ తొడుగులు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ రమేష్‌రెడ్డి సూచించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతన కోర్సులు ఏర్పాటు చేయాలి

:- పిడిఎస్‌యు ఉపాధ్యక్షులు మధు

**ఆలూరు,డిసెంబరు 5,ప్రభాతవార్త :** పట్టణంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతన కోర్సులు ఏర్పాటు చేయాలని పిడిఎస్‌యు ఉపాధ్యక్షులు మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా తాలుక ఉపాధ్యక్షులు మధు హాజరై మాట్లాడుతూ ఆలూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటై 30ఏళ్లకు పైగా అవుతున్నా ఇంకా ఇప్పటికీ కేవలం బిఏ గ్రూపు మాత్రమే కొనసాగిస్తున్నారని మిగిలిన కోర్సులు ఎందుకు ప్రజాప్రతినిధులు,అధికారులు తీసుకురాలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రాంతం మొత్తం వెనుకబడిన తరగతుల విద్యార్థులను విద్యనభ్యసిస్తున్నారని మిగిలిన గ్రూపులు లేక విద్యార్థులు ఇతర ప్రాంతాల్లో రూములు అద్దెకు తీసుకుని విద్యనభ్యసిస్తున్నారన్నారు. మరికొందరు ప్రైవేటు కళాశాలల్లో ఫీజులు కట్టలేక ఉన్నత చదువును మధ్యలోనే ఆపివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిఏతో పాటు బికాం,బిఎస్‌సి,బిఎస్‌సి కంప్యూటర్ నూతన గ్రూపులు ప్రవేశపెట్టకపోవడం చాలా దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని కోర్సులు ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు మండల నాయకులు విక్రమ్,ఆదిత్య,మహేష్,మారుతి,నాని,సునీల్ తదితరులున్నారు.

# వచ్చామా..వెళ్లామా..అన్నట్లుగా సర్వసభ్య సమావేశం..!

:- అర్థాంతరంగా మధ్యలో నిలిచిపోయిన సమావేశం

:- సమావేశం వద్దకు చొచ్చుకెళ్లేందుకు యత్నించిన రైతుసంఘం నాయకులు

:- రైతుల సంఘాల నాయకులు,పోలీసుల మధ్య తోపులాట

:- తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలంటూ డిమాండ్

**తుగ్గలి,డిసెంబరు 5,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలిలోని ఎంపిడిఓ కార్యాలయం నందు మంగళవారం ఎంపిపి ఆదెమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయా శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు డుమ్మాకొట్టారు. ముందుగా సర్వసభ్య సమావేశంలో అగ్రికల్చర్ ఏఓ పవన్ కుమార్ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ప్రతి రైతు తమ పొలంలో వేసిన పంటను పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. లేనిచో రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిస్తున్న సంక్షేమ పథకాలు అందవన్నారు. ఈక్రాప్ నమోదు చేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించలేదని దీనికి అధికారులే కారణమని ప్రజాప్రతినిధులు తీవ్రంగా మండిపడ్డారు. అంతకంటే ముందు వామపక్షాల నాయకులు,రైతు సంఘం నాయకులు నబీరసూల్,సిపిఐ మండల అధ్యక్షుడు శ్రీరాములు,కొండారెడ్డి,రంగరాజు,టిడిపి సర్పంచ్‌లు ఓబులేషు,విజయ్,సర్పంచ్ గౌరవ సలహాదారుడు రామచంద్రలు రైతులతో కలిసి సర్వసభ్య సమావేశాన్ని అడ్డుకునేందుకు రిలే నిరాహార దీక్ష స్థావరం నుండి బయలుదేరి తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ఎంపిడిఓ కార్యాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే తుగ్గలి,జొన్నగిరి,మద్దికెర ఎస్ఐలు మల్లికార్జున,రామాంజనేయులు,రిజ్వాన్ భాషాలు తమ సిబ్బందితో ఎంపిడిఓ కార్యాలయం బయట వారిని అడ్డుకున్నారు. అయితే కాసేపు ఎంపిడిఓ కార్యాలయం వద్ద పోలీసులకు,వామపక్ష నాయకులు,రైతుల మధ్య తోపులాట జరిగింది. అయినప్పటికీ వారు పోలీసుల మాట వినకపోవడంతో తుగ్గలి తహాశీల్దార్ రవి,అగ్రికల్చర్ ఏఓ పవన్‌కుమార్‌లు తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని జిల్లా అధికారులకు నివేదికలు పంపించామని రెండవ లిస్టులో తుగ్గలి మండలం కరువు మండలంగా రాష్ట్రప్రభుత్వం ప్రకటిస్తుందని చెప్పేప్రయత్నం చేసినా జిల్లా అధికారులతో చరవాణి ద్వారా తమ ఎదుటనే మాట్లాడాలని వారు పట్టుబట్టి అక్కడే బైఠాయించారు. తప్పని పరిస్థితుల్లో తహాశీల్దార్ రవి వెంటనే ఆర్డీఓ రామలక్ష్మికి విషయాన్ని తెలియజేశారు. అనంతరం వామపక్షాల నాయకులు సమావేశం వద్దకు చేరుకుని తుగ్గలి మండలాన్ని కరువు




మండలంగా ప్రకటించేందుకు సభ్యులు చప్పట్లతో సంఘీభావం తెలపాలని కోరారు. అలాగే సర్వసభ్య సమావేశంలో తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేందుకు ఎంపిపి ఆదెమ్మ ఆధ్వర్యంలో సభ్యులంతా ఏకపక్ష తీర్మాణం చేసి తీర్మాణాన్ని అందచేశారు. అలాగే మండల వైసిపి అధ్యక్షుడు జిట్టా నాగేష్ మాట్లాడుతూ తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేందుకు పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ కృషి చేస్తున్నారని మండలాన్ని కరువు మండలంగా ఎమ్మెల్యే కచ్చితంగా తీసుకొస్తారని అన్నారు. అనంతరం తుగ్గలి తహాశీల్దార్ రవికి వామపక్షాల నాయకులు డిమాండ్లతో కూడిన వినతిని అందచేశారు. తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోతే రైతులతో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. తుగ్గలి తహాశీల్దార్ రిలే నిరాహార దీక్షిస్తున్న రైతుసంఘం నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. అనంతరం సర్వసభ్య సమావేశం మద్యలోనే అర్థాంతరంగా నిలిపివేశారు. ఈ సమావేశానికి హాజరైన అధికారులు ప్రగతి నివేదికలను చదవకుండానే వెనుదిరిగారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి మల్లికార్జునరెడ్డి, ఎర్రనాగప్ప,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ప్రకటించే హామీలకు ఈ నాయకులు గ్యారెంటీ ఇవ్వగలరా

**చాగలమర్రి, డిసెంబర్5,ప్రభాతవార్త:** చంద్రబాబు నాయుడు ప్రకటించిన హామీలకు ఊరురా తిరుగుతున్నా ఈ నాయకులు ప్రజలకు ఎక్కడా కూడా గ్యారెంటీగా చెప్పలేకపోతున్నారని ఆ పథకాలు నిజంగా ప్రజలకు అందిస్తామన్న నమ్మకం మీకు ప్రజలకు భరోసా ఇవ్వాలని ఎంపిపి వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి,ఎంపిటిసి ఎద్దుల రాజేశ్వరి,సర్పంచ్ లక్ష్మిదేవిలు



ప్రశ్నించారు.మంగళవారం మండలంలోని శెట్టివీడు గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వైసీపీ జెండాను ఎగురవేసి సచివాలయ పరిధిలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాల క్యాలెండర్ బోర్డును ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు,ఇవ్వని హామీలు కూడా నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు.మా ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు తిరిగి మరల మా ప్రభుత్వం వస్తే పథకాలు అందిస్తామన్న భరోసా మేం ప్రజలకు ఇస్తాం తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా ప్రజలకు హామీ ఇవ్వగలరా అని ప్రశ్నించారు.శెట్టివీడు సచివాలయం పరిధిలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత వివిధ సంక్షేమ పథకాలకు రూ.17కోట్లు అందించడం జరిగిందన్నారు.వలంటీర్లు,గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు,వైసీపీ నాయకులు ప్రజల వద్దకు,ఇంటింటికి తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికి అందించిన సంక్షేమ పథకాలను వివరించాలన్నారు.జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు,చంద్రబాబు అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.మండలంలో ప్రతి సచివాలయం పరిధిలో కోట్ల రూపాయల సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని తెలిపారు.ప్రజల వద్దకు వచ్చి ఉత్త హామీలు ఇస్తే ఎవరు నమ్మవద్దని ఎన్నికల ముందు నాయకులు వచ్చి ఏవేవో చెబుతుంటారని వాటిని పూర్తిగా నమ్మవద్దన్నారు. ఇన్ని సంక్షేమ పథకాలు అందించేందుకు కృషిచేసిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిని మరొకసారి ఆశీర్వదించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అయ్యేందుకు సహకరించాలన్నారు.తమ ప్రభుత్వం మరల అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంతకంటే సంక్షేమ పథకాలు ఎక్కువగా అందించడం జరుగుతుందని అందుకు తాము హామీ ఇస్తున్నామన్నారు.ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ వైసీపీ నాయకురాలు రాధమ్మ,నాయకులు గణేష్‌రెడ్డి,బోర్‌వెల్ కాంట్రాక్టర్ సుందూరు వెంకట రమణ,వైసీపీ నాయకుడు ఎద్దుల లక్ష్మిరెడ్డి,సర్పంచ్ గోవిందయ్య,సుదర్శన్‌రెడ్డి,పుల్లయ్య,ఓబులేసు, మహబూబ్ బాషా,ఎంపిడివో మహబూబ్ దౌలా,కార్యదర్శి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు మార్కెట్‌యార్డు అభివృద్ధికి కృషి చేస్తాం



**ఆలూరు,డిసెంబరు 5,ప్రభాతవార్త :** ఆలూరు మార్కెట్‌యార్డు అభివృద్ధికి కృషి చేస్తామని ఆలూరు నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణలు అన్నారు. మంగళవారం ఆలూరు మార్కెట్‌యార్డు ఆవరణలో కార్తీక వనభోజనం సందర్బంగా ఉసిరిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సహకారంతో త్వరలోనే మార్కెట్‌యార్డులో షాపింగ్ కాంప్లెక్స్‌లు చేపడతామన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో రాష్ట్రంలోని రైతన్నలకు పెద్దపీట వేశారన్నారు. ఆయన తనయుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ రైతన్నల కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతన్నల మదిలో చిరస్థాయిగా సిఎం జగన్ నిలిచిపోయారన్నారు. రైతు బాగుంటే రాజ్యం బాగుంటుందని నమ్మిన వ్యక్తి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రైతన్నల కోసం ఆలూరు మార్కెట్‌యార్డు అభివృద్ధికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. కార్తీక మాసం అనగానే వనభోజనాల హడావుడి మొదలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు కార్యదర్శి శాంతకుమార్,వైస్ చైర్మన్ కురువ చిన్న ఈరన్న,తహాశీల్దార్ రామాంజనేయులు,లక్ష్మినారాయణ,ఎంపిడిఓ అల్లాబకాష్,ఆర్ఐ గూండాల నాయక్,బసవన్నగౌడ్,సచివాలయ కన్వీనర్ ఈరన్న,మొలగవల్లి విద్యాకమిటీ చైర్మన్ రామాంజనేయులు, మండల కన్వీనర్ వీరేష్,మార్కెట్‌యార్డు డైరెక్టర్లు, సిబ్బంది,నాయకులు పాల్గొన్నారు.

## విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



**నూగూరు(మంత్రాలయం),డిసెంబర్ 5,ప్రభాతవార్త:** మండలంలోని అంగన్‌వాడి టీచర్లు తమ విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపిడిఓ మణిమంజరి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని నూగూరు గ్రామంలోని అంగన్‌వాడి సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్బంగా ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామంలోని సచివాలయం వద్దఉన్న అంగన్‌వాడి సెంటర్‌లో పిల్లలకు వడ్డించే భోజనం నాణ్యతగా ఉండడం లేదని ప్రజలు ఎంఎల్‌ఏకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి ఆధ్వర్యంలో తనిఖీ చేపట్టామన్నారు.అదేవిధంగా పిల్లలకు వడ్డించే భోజనం రుచి చూశారు.భోజనం నాణ్యత లేకపోవడం,రుచికరంగా లేకపోవడంతో అంగన్‌వాడి సిబ్బందిపై ఎంపిడిఓ ఆగ్రహం వ్యక్తం చేశారు.పిల్లల హాజరు పట్టికను పరిశీలించారు.పిల్లల హాజరు సైతం రికార్డులో నమోదు చేయకపోవడంపై ఇప్పటికే మీకు రెండుమార్లు చెప్పినా మీరుమారడం లేదన్నారు.వివరాలను ఐసిడిఎస్ సూపర్‌వైజర్ దృష్టికి తెలిపింది.మరోమారు ఈ విధంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పంటలను పరిశీలించిన ఏవో జ్యోతి

**కొలిమిగుండ్ల, డిసెంబర్5,ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని ఇటిక్యాల, చింతలాయిపల్లె,తిమ్మనాయునిపేట తదితర గ్రామాల్లో రైతులు సాగుచేసిన పంటలను మండల వ్యవసాయాధికారి బి.జ్యోతి మంగళవారం పరిశీలించారు.ఈ సందర్బంగా పత్తి,మిరప,వరి పంటల్లో తెగుళ్ల నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల పై రైతులకు అవగాహన కల్పించారు.మరోవైపు మిచౌంగ్



తుఫాన్ నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నూర్పిడి చేసిన పంటలను వెంటనే సురక్షితప్రాంతాలకు తరలించుకోవాలని కోత దశలో ఉన్న పంటలను ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోని కాపాడుకోవాలని సూచించారు.తుఫాన్ అనంతరం పంట పొలాల్లో ప్రత్యేక నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో నాగరాజు,గ్రామ వ్యవసాయ సహాయకులు ఫిరోజ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## కరువు రైతులను ఆదుకోవాలి



**దేవనకొండ,డిసెంబరు 5,ప్రభాతవార్త :** కరువు రైతులకు రూ.50వేలు నష్ట పరిహారం ఇచ్చి భీమా పరిహారం చెల్లించి ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్,సిఐటియు మండల కార్యదర్శి అశోక్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా రైతు సంఘాల సమన్వయ కమిటీల పిలుపు మేరకు దేవనకొండ తహాశీల్దార్ కార్యాలయం ముందు ఏపి వ్యవసాయ కార్మిక సంఘం,రైతు సంఘాల ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి తహాశీల్దార్ వెంకటేష్ నాయక్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి కరువు ప్రాంతాల్లో కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టి నష్టపోయిన ప్రతి రైతుకు రూ.50వేలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. పంటల భీమా నష్టం జరిగిన మేర ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు,ప్రజా సంఘాల నాయకులు,కార్యకర్తలు రాయుడు,మహేష్,గుడిమిరాళ్ల కౌలుట్ల,రంగస్వామి,రామాంజనేయులు,ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన ఎల్లార్తి గ్రామ పర్యటన



**హొళగుంద,డిసెంబరు 5,ప్రభాతవార్త :** బిఎస్‌పై పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఎల్లార్తి గ్రామ పర్యటన విజయవంతంగా ముగిసింది. మంగళవారం వాల్మీకి బోయ సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్ ఆహ్వానం మేరకు బిఎస్‌వై అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఎల్లార్తి గ్రామానికి విచ్చేసి హజరత్ షాషావలి,షేక్షావలి స్వాముల వారి దైవదర్శనం చేసుకున్నారు. ఎల్లార్తి అర్జున్,కుటుంబ సభ్యులు రామచంద్రయాదవ్‌ని గజమాలతో సన్మానించారు. బిఎస్‌వై పార్టీ అధ్యక్షులు రామచంద్రయాదవ్ రావడంతో యువత వేలసంఖ్యలో తరలివచ్చారు. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడ నుండి యువకుల మధ్య భారీగా దర్గా వరకు ర్యాలీగా చేరుకుని షేక్షావలి,షాషావలి స్వాముల ఆశీస్సులు అందుకుని అక్కడ నుండి మాజీ సర్పంచ్ సునీత(ఎల్లార్తి అర్జున్) నివాసం నందు భోజనాలు చేసి అభిమానులు,యువకులతో సంతోషంగా ఆప్యాయంగా మాట్లాడారు. వివిధ సమస్యల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువకులు, ప్రజలు సుమారు వెయ్యిమందికిపైగా పాల్గొన్నారు. తన కోసం అందరు చూపించిన ప్రేమాభిమానాలను ఎప్పటికీ నేను మరిచిపోనని రామచంద్రయాదవ్ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## పని చేసే వారినే ప్రజలు ఆదరిస్తారు

**ప్యాపిలి డిసెంబరు5(ప్రభాతవార్త):** పని చేసేవారినే ప్రజలు ఆదరిస్తారని జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, వైకాపా మండల అధ్యక్షులు బోరా మల్లికార్జునలు అన్నారు. ప్యాపిలి పట్టణంలోని మూడవ సచివాలయ పరిధిలో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న నవరత్నాలలో భాగంగా అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వార ప్రత్యక్ష, పరోక్ష ప్రయోజనాల కింద 27 కోట్ల రూపాయలను లబ్ది పొందారని తెలిపారు. చంద్రబాబు, పవన్‌లు ఎంతమంది కలిసి వచ్చిన ప్రజలందరికి సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌ను ఏమి చేయలేరన్నారు. రానున్న ఎన్నికలలో విజయం సాధించి మరోసారి వైఎస్.జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని స్పష్టం చేశారు. కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరిస్తారని పేర్కొన్నారు. అనంతరం నాయకులు ర్యాలీగా వెళ్ళి వైకాపా జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టుపల్లె వెంకటేశ్వరరెడ్డి, ఉప సర్పంచ్ గద్దం భువనేశ్వరరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బోరెడ్డి రాము, రాజా మురళి, సిబిల్లి రంగన్న, బషీర్, కొండయ్య, మస్తాన్‌ఖాన్, వెంకటనారాయణ, వైకాపా కన్వీనర్లు రంగనాయకులు, జింకల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కాలువ పనులను పరిశీలిస్తున్న అంబుడ్స్‌మెన్



**నందికొట్కూరు,డిసెంబర్ 5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బిజినవేముల గ్రామం లో ఉపాధి కూలీలు చేస్తున్న కాలువ పూడి కతీత పనులను జిల్లా అధికారి అంబుడ్స్ మెన్ ఆర్.సురేంద్రకుమార్ పరిశీలించారు. మంగళవారం ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడుతు రూ.272లు వేతనం పడా లంటే కొలతల ప్రకారం పని చేయాలని, మీకు ఎలాంటి పనులు కావాలలని కూలీలను అడిగి తెలుసుకొని ఉపాధి హామీ పథకంపై అవగాహన కల్పించారు. అంతరం హార్టీకల్చర్ పనులను తనిఖీ చేసి మునగ రైతులకు సలహాలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ అలివేలమ్మ, ఈసి సభానా, టిఏ జ్యోతి, ఎఫ్ఎ తదితరులు పాల్గొన్నారు.

## కరువు మండలంగా ప్రకటించకపోతే కలెక్టర్ కార్యాలయాన్ని దిగ్బందం చేస్తాం



**కర్నూలు రూరల్,డిసెంబరు 5,ప్రభాతవార్త :** కర్నూలు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టకపోతే కలెక్టర్ కార్యాలయం దిగ్బంధం చేస్తామని ఏపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం కర్నూలు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఏపి రైతుసంఘం మండల అధ్యక్షులు ఆంజనేయులు అధ్యక్షతన తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ఇది రైతుల ప్రభుత్వం,రైతుల సంక్షేమ ప్రభుత్వం అని చెప్పడం తప్ప రైతు లను ఆదుకోవాలనే విధానం లేదన్నారు. వర్షాలు లేక రబీ,ఖరీఫ్‌లో రైతులు వేసుకున్న పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుసంఘాలు చేసిన ఉద్యమాల ఫలితంగా కరువు మండలాలుగా ప్రకటించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రాష్ట్ర అధికారులందరు 400పైగా కరువు మండలాలు ఉన్నాయని గుర్తిస్తే ప్రభుత్వం మాత్రం 103మండలాలను మాత్రమే ప్రకటించడం రైతులపై ఎంతటి చిత్తశుద్ది ఉందో అర్థమవుతుందన్నారు. నిజంగా రైతులపై చిత్తశుద్ది ఉంటే రైతులను ఆదుకోవాలనే తపన ప్రభుత్వానికి ఉంటే కర్నూలు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టి ప్రతి ఎకరాకు రూ.50వేలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతాంగాన్ని కలుపుకుని కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం తహాశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి హుస్సేనయ్య,రైతుసంఘం జిల్లా నాయకులు నగేష్,పంచలింగాల మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు,ఈ తాండ్రపాడు సర్పంచ్ బాలపీర,సిపిఎం మండల నాయకులు రాఘవేంద్ర,అబ్దుల్లా,గొందిపర్ల నాయకులు శ్రీనివాసరెడ్డి,శివ,వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థిని చదువుకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**ఆదోని లీగల్,డిసెంబరు 5,ప్రభాతవార్త :** ఆదోని డివిజన్ కౌతాళం మండల పరిధిలోని పొదలకుంట గ్రామానికి చెందిన పల్లవి పేద విద్యార్థిని చదువు కోసం మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి రూ.25వేలు ఆర్థిక సహాయం అందించారు. కర్నూలులోని ఓ కాలేజ్‌లో బిఎస్‌సి నర్సింగ్ కోర్సు చేయాలనుకున్న పల్లవికి ఆర్థిక ఇబ్బందులు కలగడంతో ఎమ్మెల్యే మానవత్వం చూపి ఆదరించారు. చిన్న వయసులోనే తల్లిదండ్రులను పోగొట్టుకున్న పల్లవికి ఒక తమ్ముడు ఉన్నాడు. ఆర్థిక సహాయం పట్ల పల్లవి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపింది. ఎమ్మెల్యే ఇచ్చిన ప్రోత్సాహంతో బాగా చదువుకుంటానని తెలిపింది.

## బడి ఈడు పిల్లంతా బడుల్లోకి..తహాశీల్దార్




**జూపాడుబంగ్లా, డిశంబర్ 5 ,ప్రభాతవార్త :** నూరు శాతం అక్ష్యరాస్యత సాధించడమే లక్ష్యంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తహాశీల్దార్ పుల్లయ్య యాదవ్ కోరారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో మంగళవారం బడి ఈడు పిల్లల సర్వేపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ తహాశీల్దార్ మాట్లాడుతూ బడిఈడు పిల్లలందరికి చదువు చెప్పించే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలిస్తున్నాయన్నారు.బడి బయట ఒక్క పిల్లవాడు కూడా లేకుండా బడుల్లోకి చేర్చాలని కోరారు. గ్రామ వార్డు, సచివాలయ ఉద్యోగుల సమన్వయం చేసుకుని బడిబయటి పిల్లలను బడిలో చేర్పించాలనా న్నరు. గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే100 శాతం పూరైన సందర్బంగా బడిఈడు పిల్లలందరూ ఖచ్చితంగా పాఠశాలల్లో ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. సర్వేలో గుర్తించిన పిల్లందరినీ తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నూర్జహాన్, ఎంఈఓలు మద్దిలేటి, శ్రీనివాసులు, జిల్లా పరిషత్ హైస్కూళ్ల ప్రధానోపాధ్యాయులు సుదాకర్, మగ్బూల్ , ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ వాలెంటర్లు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నుండి బీజేపీని బలోపేతం చేయాలి - బీవీ సుబ్బారెడ్డి

**బనగానపల్లె,డిసెంబర్5,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని బీవీ సుబ్బారెడ్డి ఫంక్షన్‌హాల్ నందు బీజేపీ బనగానపల్లె అసెంబ్లీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి అధ్యక్షతన నియోజకవర్గంలోని బీజేపీ మండల అధ్యక్షులతో మంగళవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా బీవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ



భారతీయ జనతా పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయాలని అలాగే పోలింగ్ బూత్ కమిటీలను త్వరగా పూర్తి చేయాలని మండల అధ్యక్షులు,మండల ప్రధాన కార్యదర్శులకు సూచించారు.ఇటీవల వెలువడిన ఎన్నికల ఫలితాల్లో మూడు రాష్ట్రాల్లో బీజేపీ గెలుపొందిందని దీన్ని బట్టి దేశ ప్రజలు మోడీ నాయకత్వాన్ని మళ్లీ కోరుకుంటున్నారని వచ్చే 2024 ఎన్నికల్లో తిరిగి ప్రధాన మంత్రిగా మోడీని గెలిపించుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు.పేదలకు కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలను అందిస్తుందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు అందాలంటే తిరిగి ప్రధానిగా మోడీ చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో భాగంగా అవుకు మండల పరిధిలోని చనుగొండ్ల గ్రామ రైతు వెంకటరెడ్డి బీజేపీలో చేరారు.బీవీ సుబ్బారెడ్డి వారికి కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార ్యదర్శి శివకృష్ణ యాదవ్,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శివరామిరెడ్డి,బనగానపల్లె మండల అధ్యక్షులు యాదగిరి,అవుకు మండల అధ్యక్షులు కంభం వెంకటేశ్వర్లు,కొలిమిగుండ్ల మండల అధ్యక్షులు రామసుబ్బయ్య,కోవెలకుంట్ల మండల అధ ్యక్షులు రవితేజారెడ్డి,సంజామల మండల అధ్యక్షులు చిన్నయ్య యాదవ్,బీజేపీ మైనార్టీ నాయకులు సయ్యద్ జాహిద్,ప్రధానకార్యదర్శులు రవికుమార్‌యాదవ్,రాముడు నాయక్,వెంకట శివారెడ్డి,ఉసేనయ్య,నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీల పక్షపాతి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, డిసెంబర్5,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్,అత్తార్ జాహిద్ హుస్సేన్,డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, సైకిల్‌షాప్ మహబూబ్ వలి,అబ్దుల్ ఫైజ్, అరాఫత్‌లు మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని గాని, బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని విమర్శించే స్థాయి,అర్హత మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డికి లేదన్నారు.కేవలం బనగానపల్లె పట్టణ ముస్లింల మీద కపటప్రేమ చూపిస్తున్నారని ముస్లింల అభివృద్ధికి ఏనాడు కూడా గత ఐదు సంవత్సరాల పరిపాలనలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఏ ఒక్క అభివృద్ధి పనులు చేయకపోవడమే ఒక నిదర్శనమని చెప్పారు.బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి 2009లో మొదటిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత ముస్లింల శాశ్వత అభివృద్ధికి శ్రీకారం చుట్టి నిజమైన ముస్లిం మైనార్టీల పక్షపాతి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు.ముస్లిం స్మశానవాటిక ప్రహరిగోడ నిర్మాణాన్ని రూ.69లక్షల నిధులు మంజూరు చేయడమే కాకుండా పనులు కూడా చివరి దశకు చేరుకున్నయని తెలిపారు.పట్టణంలోని షియా మతస్థులకు తన సొంత నిధులు రూ.40లక్షలతో ఇబాదత్ ఖానా నిర్మించడం జరిగిందని అది కూడా త్వరలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.రవ్వలకొండ మీద మదర్సా కొరకు ముస్లిం మైనార్టీ నాయకులు అడిగిన వెంటనే స్థలాన్ని కేటాయించడం జరిగిందని వారు తెలిపారు.అంతేకాకుండా కొండపేటలోని మర్కస్ మసీదుకు పార్కింగ్ కొరకు ఎదురుగా ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు.అలాగే పట్టణ ముస్లిం కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని రూ.1.20కోట్లతో షాదిఖానాను నిర్మించడం జరుగుతుందని వారు తెలిపారు.అలాగే కోవెలకుంట్ల పట్టణంలో కూడా ఒక్కొక్కటి రూ.20లక్షలతో షాదిఖానా నిర్మాణం కొరకు భూమిపూజ నిర్వహించడం జరిగిందని పనులు కూడా చురుగ్గా సాగుతున్నాయని వారు తెలిపారు.ముస్లిం మైనార్టీల అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీ కుటుంబాలు అండగా ఉండాల్సిన బాధ్యత ఉందన్నారు.2024 ఎన్నికల్లో అఖండ మెజార్టీతో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని,ముఖ్యమంత్రిని జగన్‌మోహన్‌రెడ్డి గెలిపించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని వారు పేర్కొన్నారు.

## రైతులకు దిక్సూచిగా డా.వై.యస్.ఆర్. పొలం బడి




**వెలుగోడు,డిసెంబర్ 5,ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతులకు దిక్సూచిగా డా.వై.యస్.ఆర్. పొలం బడి ఉపయోగపడుతుందనిరైతులు పొలం బడిలో చేరి మేలైన పద్దతుల ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకోవాలని ఏఓ పవన్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని మోత్కూరు గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం బడి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతు రైతులు పొలం బడిలో పాల్గొని నూతన సాంకేతికను అందిపుచ్చుకొని తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధించాలన్నారు. పొలం బడి ద్వారా వ్యవసాయ నిపుణుల ద్వారా రైతులకు సలహాలు, సూచనలు అంధిస్తున్నామన్నారు. వ్యవసాయంలో రసాయనాల వినియోగాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా సేంద్రియ ఎరువులు, పురుగుల మందుల వాడకం వినియోగాన్ని పెంచాలని, ఆరోగ్య పంటలు పండించాలన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లో పసొలం బడి మానిటరింగ్ అధికారి కళ్యాణ్‌కుమార్, ఏఇఓ సుధారాణి, రైతు భరోసా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా శ్రీరామ్ యాదవ్



**కర్నూలు విద ్య, డిసెంబరు 5, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా భారతీయ జనతాపార్టీ ఉపాధ్యక్షులుగా తువ్వా రాములు యాదవ్‌ను జిల్లా పార్టీ అధ్యక్షులు కే నీలకంఠ నియమించారు. ఈమేరకు సంబంధించిన నియామకపు పత్రంను మంగళవారం శ్రీరాములు అందుకున్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు డి పురందేశ్వరి సమక్షంలో శ్రీరాములు బిజెపిలో చేరారు. నవంబరు 8వ తేదిన జిల్లా పర్యటనకు వచ్చిన పురందేశ్వరిని శ్రీరామ్ చెక్‌పోస్టు సర్కిల్‌లో గజమాలతో సత్కరించారు. పోస్టుగ్రాడ్యుయేషన్ చేసిన శ్రీరామ్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ఈవిషయాన్ని గుర్తించిన జిల్లా అధ్యక్షులు నీలకంఠ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రఘువర్ధన్ సిఫారసు మేరకు శ్రీరామ్ యాదవ్‌ను జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించారు. జిల్లాలో పార్టీ అభివృద్ధి కోసం తాను కృషిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

# తప్పెట కళాకారులతో విడదీయని అనుబంధం

## - మీ బిడ్డను నేనున్నాను : ఎమ్మెల్యే శిల్పా



**నంద్యాల క్రైం, డిసెంబరు 5, ప్రభాతవార్త:** తప్పెట కళాకారులతో మనిషికి మనిషి విడదీయని అనుబంధం ఉందని శుభమైన, అశుభమైన కార్యక్రమైనా తప్పెట కళాకారులు లేనిది జరగదని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పద్మనందీశ్వరస్వామి దేవస్థానం డా.వైయస్ఆర్ కళ్యాణమండపంలో ఆది అరుంధతి తప్పెట కళాకారుల అభినందన కార్యక్రమం బయికాటి ప్రహ్లాద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శిల్పా, ఎపీపీఎస్‌సి మాజీ చైర్మన్ డా.నౌమాన్, ఎపీఎస్పీడిసిఎల్ డైరెక్టరు డా.శశికళా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆది అరుంధతి తప్పెట కళాకారుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళల అండగా ఉంటానని మీ బిడ్డను నేనున్నాను. ఏ అపద వచ్చినా ఏ కష్టం వచ్చినా నా ఇంటి తలుపులు తట్టవచ్చని పేర్కొన్నారు. తప్పెట కళాకారులు ఒక తాటిపైకి వేధికపైకి రావడం సంతోషంగా ఉందన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలపై ఎనలేని అభిమానం ఉందన్నారు. తమవృత్తిని కాపాడుకునే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కళాకారులకు రూ.3 వేలు పింఛను ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతివారికి ఇళ్ల మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఏ సహాయం పొందినా గుర్తించుకునే మంచి మనస్థత్వం ఉన్న తప్పెట కళాకారులను అభినందిస్తున్నామన్నారు. నాడు శిల్పా మోహన్‌రెడ్డి తప్పెట కళాకారులకు తప్పెట్లు ఇచ్చారని గుర్తుచేశారు. భవిష్యత్తులో తప్పెట కళాకారుల అభివద్ధి సంక్షేమానికి కృషిచేస్తానని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులకు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో అరుంధతి తప్పెట కళాకారుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# త్వరలోనే విద్యుత్ తీగల సమస్యను పరిష్కరిస్తాం

-వైసిపి యువనేత ప్రదీప్‌రెడ్డి



**మంత్రాలయం, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం లోని రాఘవేంద్రపురంలో నెలకొన్న విద్యుత్ తీగల సమస్యను త్వరలోనే పరిష్క రిస్తామని వైసిపి యువనేత వై.ప్రదీప్‌రెడ్డి అన్నారు. మంగళ వారం గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రాఘవేంద్రపురంలో పర్యటించారు. ప్రజలు నివాసం ఉంటున్న ప్రతి ఇంటిని సందర్శించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో గతకొన్ని సం.లుగా విద్యుత్ తీగల సమస్య ఉన్నట్లు ప్రజలు ప్రదీప్‌రెడ్డి దృష్టికి తెలియజేశారు. ఈ విద్యుత్ తీగలతో కొంతమంది ప్రాణాలు కోల్పోయినట్లు ప్రదీప్‌రెడ్డికి తెలియజేశారు. ఈ విత్యుత్ తీగల సమస్యను పరిష్కరించాలని సంబంధిత ఏఈ గోవిందును ఆదేశించారు. కొంతమంది ఇళ్ళ స్థలాలు లేక పూరిగుడిసెలో నివాసం ఉంటున్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే రెండవ విడతలో అర్హులైన ప్రతిఒక్కరికి ఇంటి స్థలాలు ఇచ్చి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. రేషన్ బియ్యం వాహనం ఇంటి వద్దకు రావడం లేదంటూ ప్రజలు ఫిర్యాదు చేశారు. రేషన్ వాహన దారులను పిలిపించి రేషన్ బియ్యం తప్పకుండా ప్రజల ఇంటివద్దకే వెళ్ళి పంపిణీ చేయాలన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో రాఘవేంద్రపురంలో నూతన సిసిరోడ్లు వేసినట్లు చెప్పారు. కావున రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్‌ను, ఎంఎల్ఏగా బాలనాగిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండలఅధ్యక్షులు భీంరెడ్డి, సర్పంచ్ భీమయ్య, ఎంపిడిఓ మణిమంజరి, ఏఓ గణేష్, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, బొంబాయి శివ, పెట్రోల్ బంకు శీను, వైస్ ఎంపిపి రాఘవేంద్ర, సచివాలయ కో-కన్వీనర్ రాఘవేంద్ర ఆచారి, ఉప సర్పంచ్ పరమేష్, ఎంపిటిసి వెంకటేష్‌శెట్టి తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో నకిలీ వైద్యుడు హల్‌చల్



**నంద్యాల క్రైం, డిసెంబరు 5, ప్రభాతవార్త:** నంద్యాల ప్రభుత్వ సర్వజన హాస్పటల్‌లో వందలాది మంది వివిధ రోగాలతో ప్రభుత్వాసుపత్రిలో చేరుతారు. సోమవారం అర్థరాత్రి అసుపత్రిలోని మహిళా వార్డులో ప్రసాద్ అనే వ్యక్తి అర్థరాత్రి నకిలీ వైద్యుడిగా ప్రవేశించాడు. మహిళలకు వైద్యపరీక్షలు చేస్తున్నట్లు నటించి ముగ్గురు రోగుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. గమనించిన సెక్యూరిటి, సిబ్బంది అతన్ని పట్టుకొని చితకబాదారు. ఘటనపై రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తుచేస్తున్నట్లు సిఐ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

# భూహక్కుచట్టాని రద్దు చేసేంత వరకు నిరసన కొనసాగిద్దాం



**ఆత్మకూరు డిసెంబర్5, ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భూహక్కు చట్టం అమలు చేసి రాష్ట్రంలో పేద ప్రజలకు ఎలాంటి భూమి హక్కులు లేకుండా చేసే విదంగా కొత్త చట్టాలను వెంటనే రద్దు చేయాలని బార్ అసోసియేషన్ న్యాయవాదులు మంగళవారం పట్టణంలోని కోర్టు బయట 30మంది న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ అధికారం చేతులో పెట్టుకోని చట్టాలని తారుమారు చేస్తూ పేదోడికి భూమి లేకుండా చేసే విదంగా వైసిపి ప్రభుత్వం తీరు మార్చుకోవాలని వివరించారు. భూహక్కు చట్టాలపై సివిల్ కోర్టుకు ఎటువంటి పరిది ఉండదని వివరించారు. కేవలం ఈ చట్టంలో ఉన్న లోసుగులు ఆర్‌డిఓ, తహశీల్దార్, అనుకూలంగా ఉన్నవారికే భూములు కేటాయించవచ్చని వివరించారు. ఈ చట్టంను ద్వార ఎంతో మంది భూములు కోల్పోయి పేద ప్రజలు రోడ్డునపడే పరిస్థితి ఉందని ఘాట్‌గా విమర్శించారు. భూకబ్జాదారులుకు ఈ చట్టం అనుకూలంగా ఉంటూ భూమి కబ్జా చేస్తే న్యాయవాది ద్వార కోర్టును ఆశ్రయిస్తే స్టేతెచ్చుకునే విదానంఉండేదని చెప్పారు. ఇప్పుడు ఈ చట్టం ద్వారా కోర్టుకు వచ్చే అవకాశం లేకుండానే అధికారుల చేతులోనే భూ సమస్యలను పరిష్కరిస్తారని తెలియజేశారు. ఈనెల 15వతేది వరకు న్యాయవాదులందరు విధులు బహిష్కరించి 23 చట్టాన్ని రద్దు చేసేంత వరకు నిరసన కార్యక్రమాలు చేపడుతామని వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేశవరెడ్డి, కార్యదర్శి గొడుగు రవికుమార్, సీనియర్ న్యాయవాదులు గోవిందరెడ్డి, మహ్మద్, సుధాకర్‌రెడ్డి, గిరి రాజు, వెంకటేశ్వర్లు, చింతలయ్య, బాస్కర్, బలరామ్‌నాయక్, బత్తులయ్య, సుబ్రమణ్యం, సుదర్శన్, నాగేష్, సిద్దిక్, రామకృష్ణ, ఆశీఫ్‌రఫ్, లక్ష్మినారాయణ, పుల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాక్షస పాలనకు చమరగీతము పాడటానికి అందరు కలిసి రండి-ఇరిగెల పిలుపు



**నంద్యాల, డిశంబరు 5, ప్రభాతవార ప్రతినిధి :** రాష్ట్రంలో ఒక్క చాన్సు పేరుతో ప్రజలను హీనముగా చూస్తు రాక్షస పాలన సాగిస్తున్న వైసిపికి చమరగీము పాడటానికి అందరు కలిసి రావాలని జనసేన అళ్లగడ్డ ఇంచార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డి పిలుపు నిచ్చారు. అళ్లగడ్డ నియోజక వర్గంలోని శిరువెళ్లల్లో సారిగా జనసేన పార్టి కార్యాలయంను అయన లాంచనంగా ప్రారంబించారు. జనసేన పార్టి తరుపున నంద్యాల జిల్లా మొట్ట మొదటి కార్యాలయం ఇదే మరి ఈసందర్బముగా ఇరిగెల రాంపుల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న దుర్మార్గ పానలను అంతము చేయడానికి పవన్ కళ్యాణ్ ముందుకువచ్చారని అయన బాటలో తాను జనసైనికుడిగా మీ ముందుకు వచ్చానని చెప్పారు. ప్రజలందరికి అందుబాటులో ఉండటానికి ఇక్కడ పార్టి కార్యాలయం ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. నా వెంట జనసేన నియోజక వర్గ సమన్వకర్త మైలేరి మల్లయ్య ఉంటున్నాడని చెప్పారు. ప్రజలకు ఎల్లప్పుడు జనసైనికులు అందుబాటులో ఉండి సమస్యల పరిస్కారమునకు పోరాటము చేస్తామని చెప్పారు. నేడు ఒక్కడ చూసిన దౌర్జన్యము అవినీతి దుర్మార్గమైన పాలన కనిసపిస్తుందని అరోపించారు. దానికి తోడు స్థానిక అళ్లగడ్డ శాసనసభ్యులు ప్రజలను దోచుకునే స్థితిలో ఉండిపోయాదని అరోపించారు. అయన ప్రజలకు చేసింది ఏమీ లేదన్నానరు. ప్రజలు కట్టబెట్టిన అదికారాన్నిఅడ్డుపెట్టుకుని దోచుకునే విదముగా పాలకులు పరిపాలిస్తున్నారని ఏద్దేవ చేశారు. స్థానిక అదికారపార్టి నాయకులు దోపిడిని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని చెప్పారు. జనసేన పార్టి ప్రజలకు అండగా ఉంటుందని దోపిడికి గురిచేసే ప్రభుత్వపై తిరుగు బాటుకు పూనుకుందామని పిలుపు నిచ్చారు. దుర్మార్గమైన పాలన పోవాలంటే వచ్చే ఎన్నికల్లో ఓటుతో బుద్దిత చెప్పాలని కోరారు. జనసేన తెలుగు దేశం పార్టిని అదరించాలని కోరారు. పవన్ కళ్యాణ్ పార్టి అదికారములోకి వస్తే బదుగు బలహీన వర్గాల అబివృద్దికి నిత్యము కృషి చేస్తామన్నారు. అప్పుడే రాష్ట్రం అన్ని విదాల అబివృద్ది చెందుతుందన్నారు. ప్రస్తుతము మిచాంగ తుపాన ప్రబావము వల్ల పంటలు సాగు చేసిన రైతులను అప్రమత్తము చేయాలన్నారు. రైతుల దాన్యము తడువకుండా పాడవకుండా రైతులను మేలుకోల్పి రైతులు పైరు దెబ్బతినకుండా జనసైనికులుమందుండాలన్నారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు ఇరిగెల సోదరులు సూర్యనారాయణరెడ్డి, రామయచంద్రారెడ్డి, విశ్వనాదరెడ్డిప్రతాపరెడ్డి, పసుల నరేంద్ర యాదవ్ జమాల్ బాష, పెసరాయ్ చాంద్ బాష, అలమూరు గౌస్ ఇబ్రహీం, మాబు, తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటలు



**చాగలమర్రి, డిసెంబర్5, ప్రభాతవార్త:** మండలంలో మిచాంగ్ తుఫాన్ వల్ల పంటలు పాక్షికంగా దెబ్బతినడం జరిగిందని ఏవో రంగనేతాజీ తెలిపారు. మంగళవారం మండలంలోని డీవనిపెంట తదితర గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోతకు వచ్చిన వరి, జొన్న, మిరప తుఫాన్ వల్ల పాక్షికంగా దెబ్బతినడం జరిగిందని గాలులు వీయడం వల్ల వరిపంట కొద్దిగా నేలకు ఒరిగిందన్నారు. కోతకు వచ్చిన వరిపంటను సత్వరమే కంబైన్డ్ హార్వెస్టర్ ఉపయోగించి ధాన్యాన్ని కోసుకొని సురక్షిత ప్రాంతాలకు వర్షానికి తడవకుండా ఆరబెట్టుకోవాలన్నారు. పాలిథిన్ పట్టాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ రెండు రోజులు తుఫాన్ ప్రభావం ఉండడం వల్ల రైతులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. కోసిన పంటల పై వరిగడ్డిని కట్టలు కట్టి గూడు కుప్పలుగా ఉంచుకోవాలన్నారు. తడిసిన ధాన్యంలో మొలకలు రాకుండా ఐదు శాతం ఉప్పుద్రావణం పిచికారి చేయాల్సిందిగా రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఈవీఎంల పనితీరుపై సంపూర్ణ శిక్షణ - జిల్లా కలెక్టర్



**నంద్యాల, డిసెంబరు 05, ప్రభాతవార్త:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ పనితీరు ప్రదర్శనపై సంపూర్ణ శిక్షణ పొంది అన్ని నియోజకవర్గాల్లో ప్రజల్లో అవగాహన తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఈవీఎంల పనితీరుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎంలల్లో కంట్రోల్‌యూనిట్, బ్యాలెట్‌యూనిట్, వీవీ ప్యాడ్‌ల వినియోగంపై ఓటు వేసే విధానం సంపూర్ణ శిక్షణ పొందాలన్నారు. శిక్షణ పొందిన అంశాలను అన్ని నియోజకవర్గాల్లో ఈఆర్‌ఓ, ఏఈఆర్‌ఓల ఆధ్వర్యంలో ప్రతి మండలంలోని పోలింగు కేంద్రం పరిధిలో ప్రజల్లో సంపూర్ణ అవగాహన తీసుకు రావాలన్నారు. ఈవీఎంల పనితీరుపై ఎలాంటి సందేహాలు ఉన్నా శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లచే నివృత్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ పుల్లయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కామేశ్వరరావు, చీఫ్ మోడల్ అధికారి పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో అటార్నీ జనరల్

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అటార్నీ జనరల్
- అటార్నీ జనరల్‌ను ఆశీర్వదించిన పీఠాధిపతి



**మంత్రాలయం, డిసెంబర్ 5, ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై అటార్నీ జనరల్ వెంకటరమణ కుటుంబ సమేతంగా మంగళవారం మంత్రాలయం విచ్చేశారు. వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మెమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట ఎస్ఐ వేణుగోపాల్‌రాజు, బిందుస్వామి తదితరులు ఉన్నారు.

# సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం కావాలి

## ఎన్నికల నోడల్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన



**కర్నూలు, డిసెంబర్ 05 ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు ఇప్పటి నుండే సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన నోడల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల నోడల్ అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఇంట్రొడక్టరీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు 6 నెలల కంటే తక్కువ సమయం ఉంది. నోటిఫికేషన్ వచ్చే వరకు ఉండి, అప్పటికప్పుడు హడావుడిగా పనులు చేయడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది కాబట్టి ఎన్నికల నిర్వహణకు ముందుగానే నోడల్ అధికారులను నియమించామని, కొన్ని పనులను ఇప్పటినుంచే మొదలు పెట్టాల్సి ఉంటుందని కలెక్టర్ ఎన్నికల నోడల్ అధికారులను ఆదేశించారు. నోడల్ అధికారులకు కేటాయించిన విధుల గురించి అవగాహన పెంపొందించుకుని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్త పడాలని కలెక్టర్ ఆదేశించారు. మ్యాన్ పవర్ మేనేజ్మెంట్‌కి సంబంధించి ఖజానా శాఖ ఉప సంచాలకులు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్, జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా ఉపాధి కల్పన అధికారులను నోడల్ అధికారులుగా నియమించామన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఒకేసారి నిర్వహించనున్నందున ఒక్కో పోలింగ్ స్టేషన్లో 6 మంది అవసరం అవుతారన్నారు.. జిల్లాలో ప్రస్తుతం 2186 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, ఈ సంఖ్య కొంత పెరిగే అవకాశం ఉన్నందున 2200 పోలింగ్ స్టేషన్‌లకు 6 మంది చొప్పున, అదనంగా 30 శాతం బఫర్‌తో సిబ్బందిని గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖల నుండి ఇప్పటి నుండే సమాచారం తీసుకోవాలన్నారు. ట్రైనింగ్ మేనేజ్మెంట్‌కు పరిశ్రమల శాఖ జోనల్ మేనేజర్, జిల్లా పరిషత్ సీఈవోలను నోడల్ అధికారులుగా నియమించామన్నారు. నియోజకవర్గ హెడ్ క్వార్టర్స్‌తో పాటు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఎక్కువ సామర్థ్యం కూడిన శిక్షణ కేంద్రాలను ఐడెంటిఫై చేయాలని సంబంధిత నోడల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎక్స్పెండిచర్ మానిటరింగ్ కి డిసిఓ, జిల్లా ఆడిట్ అధికారిని నోడల్ అధికారులుగా నియమించామని, పోస్టల్ బ్యాలెట్, ఎలక్ట్రానిక్ ట్రాన్స్మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సిస్టం (ఇగిఖఃళీ) కు సంబంధించి డిపిఓ, డిఆర్డిఏ పిడి, బీసీ సంక్షేమ శాఖ అధికారులను నోడల్ అధికారులుగా నియమించామని కలెక్టర్ తెలిపారు. మీడియా కు సమాచారం అందచేసే అంశాలతో పాటు ఎంసీఎంసీ నిర్వహణ చేసేందుకు సమాచార శాఖ ఉప సంచాలకులు, జిల్లా ఫిషరీస్ అధికారిని నోడల్ అధికారులుగా నియమించామన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, అదనపు ఎస్పీ సర్కార్, డిఆర్ఓ మధుసూదనరావు, ఈఆర్‌ఓ లు, నోడల్ అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పత్తికొండ ఆర్డిఓ రామలక్ష్మి, ఏ ఈ ఆర్ వో లు పాల్గొన్నారు...

# భ్రూణ హత్యలను సంపూర్ణంగా నివారిద్దాం..

:- సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి



**ఆదోని రూరల్, డిసెంబరు 5, ప్రభాతవార్త :** భ్రూణ హత్యలను సంపూర్ణంగా నివారిద్దామని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతిలు అన్నారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం నందు భ్రూణ హత్యలు నివారించడం, పిసి పిఎన్డీటి చట్టంపై డివిజన్‌లోని స్కానింగ్ సెంటర్ల యాజమాన్యం మరియు గైనికాలజిస్టు డాక్టర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సమాజంలో లింగ అసమానలకు కారణమవుతున్న భ్రూణ హత్యలను సంపూర్ణంగా నివారించేందుకు కృషి చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ పిసీ పిఎన్డీటి చట్టాన్ని ఉల్లంఘిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని సబ్ కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. తల్లిదండ్రుల ఆలోచన విధానంలో మార్పులు తీసుకురావడం ద్వారానే భ్రూణ హత్యలను నివారించగలమన్నారు. రానున్న రోజుల్లో శిశువులపై లింగ వివక్షకు వ్యతిరేకంగా పిసి పిఎన్డీటి చట్టంపై అవగాహన నిర్ణయించారు. లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ కేంద్రాలపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఆదోని డివిజన్ పరిధిలో ఉన్న 48స్కానింగ్ కేంద్రాలను ప్రతి నెలకు ఒకసారి తనిఖీ చేసి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్కానింగ్ సెంటర్ల అనుమతులు రద్దు చేస్తామన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ మాధవిలత, పిసి పిఎన్డీటి జిల్లా నోడల్ అధికారి డా ప్రవీణ్ కుమార్, సిఐ పార్థసారథి, జిల్లా మానిటరింగ్ కన్సల్టెంట్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

# 11న భారతీయ సంస్కృతిపై వకృత్వపు పోటీలు



**ఆళ్లగడ్డ, డిసెంబరు 5, ప్రభాతవార్త:** ఈనెల 11వ తేది కార్తీక మాసం కడసోమవారం సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలో భారతీయ సంస్కృతిపై వకృత్వపు పోటీలు నిర్వహిస్తున్నామని అకాంల్‌రెడ్డి స్మారక సేవా ట్రస్ట్ అధినేత, ఆళ్లగడ్డ పురపాలక సంఘం చైర్మన్ డా.కె రామలింగారెడ్డి తెలిపారు. మంగళవారం తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అంకాల్‌రెడ్డి స్మారక సేవా ట్రస్ట్ అధ్వర్యంలో కార్తీకమాసం కడసోమవారం సందరర్భంగా స్థానిక శ్రీఅదిత్య రామలింగేశ్వరస్వామి ఆలయంలో వకృత్వపు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈపోటీలు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 వరకు నిర్వహిస్తామని అంశం భారతీయ సంస్కృతిపై ఉంటుందన్నారు. భారతీతయ సంస్కృతిపై పట్టువున్న ఏవరైనా ఈపోటీల్లో పాల్గొనవచ్చని ప్రవేశ రుసుం లేదని పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ.3 వేలు, ద్వితీయ బహుమతికి రూ.2 వేలు, తృతీయ బహుమతికి రూ.1000ల చొప్పున ప్రధానం చేస్తామన్నారు. అనంతరం 12 గంటల నుండి కార్తీకమాసం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

# భూహక్కు చట్టము రద్దు చేసేంత వరకు కార్యాకలాపాలు బంద్

**కోవెలకుంట్ల, డిశంబరు 5, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాన్ని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా లాయర్లు దర్నా చేపట్టారు ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయన్ని ఉపసంహరించుకునేంత వరకు దర్నాలు అగవని సినియర్ లాయర్లు జియల నరసింహ అన్నారు భూహక్కు చట్టంపై ప్రభుత్వం తీసుకున్న అనాలోచి నిర్ణయం వల్ల ప్రజులు నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దానిని వెంటనే రద్దు చేసుకోవాతలని కోరారు.

# పాత్రికేయునికి ఎమ్మెల్యే ఆర్థికసాయం



**బండిఆత్మకూరు, డిసెంబరు 5, ప్రభాతవార్త:** బండి ఆత్మకూరులోని సీనియర్ పాత్రికేయుడుగా పనిచేస్తున్న నాగరాజు భార్య మహేశ్వరీ గత నాలుగు రోజుల క్రిందట పెద్దదేవులాపురం వద్ద జరిగిన ట్రాక్టర్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అదేరోజు ఆసుపత్రి యాజమాన్యానికి ఫోన్ ద్వారా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. మంగళవారం బోధనం గ్రామంలో పాత్రికేయుడు నాగరాజు కుటుంబాన్ని పరామర్శించి రూ.20 వేలు ఆర్థికసాయం అందించి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఏ కోడూరు గ్రామ సర్పంచ్ మన్నె జ్ఞానభరణం, మన్నె కుమార్‌బాబు పాత్రికేయుడు నాగరాజుకు ఖర్చుల నిమిత్తం రూ.20 వేలు అర్థికసాయం అందజేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేరెడ్డి చిన్నసంజీవరెడ్డి, మండల కన్వీనర్ బారెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ దేసు వెంకటరామిరెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టరు విక్రమ్‌సింహానాయక్, చక్రపాణి, ముడిమెల పుల్లారెడ్డి, సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ బూరం శివలింగం, భాస్కర్, వైస్ ఎంపీపీ రాగాల వెంకటరమణ, బాబులు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఆడ, మగ అనే బేధం వద్దు.... అందరూ ముద్దు




**ఆదోనీలీగల్, డిసెంబర్05, ప్రభాతవార్త;** వైద్యరంగంలో లింగనిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమని, కఠిన చర్యలు తప్పవని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి(డీఐఓ) డాక్టర్ ప్రవీణ్, ఆదోని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సత్యవతి అన్నారు. పట్టణంలోని ఎస్‌కేడీ కాలనీలోని ఆర్బిట్ డయాగ్నోస్టిక్ సెంటర్‌ల ఆధ్వర్యంలో మహిళలకు లింగనిర్ధారణ పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్బిట్ మేనేజర్ సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆస్పత్రులకు చికిత్స నిమిపత్తం వచ్చే మహిళలు సమాజానికి అనుగుణణగా జీవించాలన్నారు. లింగ నిర్ధారణకు సహకరిస్తే చట్టరీత్యా జరిమానా రూ.50 వేలు ఉంటుందన్నారు. లింగనిర్ధారణకు సహకారించే డాక్టర్‌లకు వారి ఎంబీబీఎస్ డిగ్రీ పట్టాను రద్దు చేయడం జరుగుతుందన్నారు. నేటి సమాజంలో సంతానం కలుగడమే ఓ వరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్ఓ నోడల్ అధికారి సుమలత, ఆర్బిట్ సీఈఓ అల్తాఫ్‌హుసేన్, రేడియాలజిస్టు డాక్టర్ వినయ్, కార్తీక్ మంజుల, మధుసూదన్‌లు పాల్గొన్నారు.

# నాన్ లోకల్ అభ్యర్థికి తప్పుడు సర్టిఫికెట్‌తో ఉద్యోగం



**నంద్యాల టెక్కె, డిసెంబరు 05, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పరధిలోని ఆర్‌డబ్ల్యూ ఎస్, పంచాయత్‌రాజ్ ఉమ్మడి శాఖలో ఎస్సీ బ్యాక్ లాగ్ పోస్టులో నాన్ లోకల్ అభ్యర్ధికి తప్పుడు సర్టిఫికెట్‌తో ఉద్యోగం ఇచ్చారని ఆపోస్టు కోల్పోయిన బాధితురాలు దర్శనం అన్నారాణి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వివరాల మేరకు కృష్ణా జిల్లా నివాసితురాలైన ఆలూరి రజిత 1నుండి 10వ తరగతి వరకు కృష్ణా జిల్లా ముప్వమండలం పెడసెనా గ్రామంలో చదువుకుందని అందుకు సమాచార హక్కు చట్టం కింద వివరాలు సేకరించి ఫిర్యాదు చేశామన్నారు. బీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సతీష్‌కుమార్ బాధితురాలికి న్యాయం చేయాలని లోకాయుక్తలో ఫిర్యాదు చేశామని న్యాయం జరగని పక్షంలో బాధ్యులందరిపై ఏపీ హైకోర్టులో ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

# 2024 లో కూడా మనము జగన్‌ను సీఎం చేసుకోవాలి-ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి



**గోనెగండ్ల డిశంబరు 5 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని 3సచివాలయం లో ఐదవ రోజు గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో పేదల సంక్షమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన సాగిస్తున్నారని ఎమ్మిగనూరు నిమోజక వర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోనెగండ్లలోని వివర్స్ కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం వారికి అందిస్తున్న పథకాలను, వాటి ద్వారా పొందిన లబ్ది గురించి వివరించారు. పెత్తందార కోసం టీడీపీ అధినేత చంద్రబాబు పనిచేస్తే పేదల సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని తెలిపారు. ఆయన అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే అందుకు నిదర్శనమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. గోనెగండ్లలో తాగునీటి సమస్యను తీర్చేందుకు ప్రభుత్వం రూ.2.50కోట్లు మంజూరు చేసిందని, ఆ పనులు ఇప్పటికే ప్రారంబమయ్యాయని తెలిపారు. పనులు పూర్తియితే ఇంటింటికి కొళాయి కనెక్షన్ ఇస్తారని తెలిపారు. అలాగే గ్రామంలో డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పారిశుద్య్ద సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు మండల యూత్ అధ్యక్షుడు బందెనవాజ్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మన్సూరు, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, యాసిన్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.